# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 120 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 06 - మే - 2025

## అవి సాధారణ మరణాలు కావు..
## ప్రభుత్వ హత్యలే..




- సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉందని,
- వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు
- ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారని..
- ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆయన ఆరోపించారు.

సిద్ధిపేట జిల్లా: బీఆర్ఎస్ ముఖ్య నేత , మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం సిద్ధిపేట మార్కెట్ యార్డ్ లో పర్యటించారు .

### ఆర్టీసీ కార్మికుల సమ్మెపై
# సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**మనం పాలకులం కాదని సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.**

- ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- సమ్మె నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వానికి వారు ఇప్పటికే స్పష్టం
- ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.
- ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా?




హైదరాబాద్, మే 05: ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వానికి వారు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో జీ అవార్డులు 2025 ఫంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?.. ఎందుకు మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అంటూ ఆర్టీసీ కార్మికులను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గత పాలకులు రూ. 8,500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారని

### రేవంత్ సర్కార్ పట్టించుకోకపోతే..
## కేంద్రమే రంగంలోకి దిగి పీక నొక్కే ప్రయత్నం చేస్తది!




- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారికి చట్టపరంగా కఠిన శిక్ష పడేవరకూ పోరాటం చేస్తామని
- తెలంగాణలో శాంతిభద్రతలకు ఎవరైనా హానీ కలిగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని
- ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.
- కాంగ్రెస్ లు కేంద్రం నిందులు వేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్ : తెలంగాణలో శాంతిభద్రతలకు ఎవరైనా హానీ కలిగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలంగాణ బీజేపీ కీలక నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.

## మాడుపగిలే ఎండలకు బ్రేక్..
## ఏపీకి భారీ రెయిన్ అలెర్ట్..





- పలు జిల్లాల్లో 130పోట్ల 20మిమీ కంటే ఎక్కువ పిడుగులతో కూడిన మోస్తారు వర్షపాతం
- మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసేందుకు అవకాశముందని తెలిపింది
- రానున్న రెండు రోజులు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41 మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు.

అమరావతి : ఏపీకి కూడా భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్.. మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

### పంట నష్టపోయిన రైతులకు
# మంగళవారం సాయంత్రంలోగా పరిహారం

- పంటనష్టంపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్
- తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాంమని ఆయన స్పష్టం చేశారు.
- అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి : మంగళవారం సాయంత్రంలోగా రైతులకు పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాంమని ఆయన స్పష్టం చేశారు. పిడుగు పడి మృతి చెందిన వారికీ సాయం అందించాలని స్పష్టం చేశారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలనీ వెల్లడించారు. కొనడంలేదనే మాట రాకూడదనీ, విపత్తుల సమయంలో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలనీ సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. 2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగినట్టు ప్రాథమిక నివేదిక అందింది. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం

### అకాల వర్షాలపై
## మంత్రి అచ్చెన్నాయుడు స్పందన

**పంట నష్టం అంచనా వేయాలని ఆదేశం**




- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- పిడుగుపాటుతో మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ
- అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు.

### తమిళనాడు మత్స్యకారుల
# ఘటనలపై పవన్ ఆందోళన

- సమస్య పరిష్కారానికి భారత్, శ్రీలంక ప్రభుత్వాలు చర్చలు జరపాలని సూచన
- మోదీ, చంద్రబాబుతో కలిసి అమరావతిని అభివృద్ధి చేస్తామని వెల్లడి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం
- ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్




అమరావతి : బంగాళాఖాతంలో ఇటీవల తమిళనాడుకు చెందిన 24 మంది మత్స్యకారులు శ్రీలంక అధికారుల వల్ల ఇబ్బందులకు గురైన ఘటనలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాగపట్నం జిల్లా మత్స్యకారులు గాయపడటం బాధాకరమని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, తరచూ పునరావృతమవుతున్న ఈ తరహా ఘటనలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విషయంలో తక్షణం జోక్యం చేసుకోవాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. ఇరు దేశాల ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్చలు జరిపి, మత్స్యకారుల భద్రతకు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ విమర్శించడం, ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కౌంటర్ ఇవ్వడం తెలిసిందే.

#### ఏపీకి అమరావతే ఏకైక, శాశ్వత రాజధాని

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతే ఏకైక, శాశ్వత రాజధానిగా నిలుస్తుందని పవన్ స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీతో
# రక్షణ కార్యదర్శి భేటీ




- పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ
- ఏప్రిల్ 22 పహల్గామ్ దాడి అనంతరం భద్రతా పరిస్థితి, సైనిక సన్నద్ధతపై చర్చ
- పశ్చిమ సరిహద్దుల్లో తాజా పరిస్థితిని ప్రధానికి వివరించిన రక్షణ కార్యదర్శి
- పాకిస్తాన్ నుంచి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనలు
- ఇప్పటికే పాక్‌పై పలు దౌత్యపరమైన చర్యలు చేపట్టిన భారత్

### పాకిస్థాన్?కు చుక్కలే!
# మరో డ్యామ్? మూసివేత

**6 ప్రాజెక్టులు నిర్మాణం వేగవంతం**

- బురద పూడికతీత పనులు చేపట్టిన భారత్
- 10వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి
- జమ్ముకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది
- తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలిచర్యగా నిపుణులు చెబుతున్నారు.




ఢిల్లి : పహల్గాం ఉగ్రదాడికి భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్‌లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. ఈ రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పూడికతీత పనులు చేపట్టింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలిచర్యగా నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో జమ్ముకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జమ్ములోని రాంబన్‌లో చినాబ్ నదిపై

# తమిళనాడు మత్స్యకారుల ఘటనలపై పవన్ ఆందోళన

ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# మాడుపగిలే ఎండలకు బ్రేక్.. ఏపీకి భారీ రెయిన్ అలెర్ట్..

నిన్న రాష్ట్రంలో ఆదివారం సాయంత్రం 7 గంటల నాటికి కాకినాడ జిల్లా కాజులూరులో 100. 5మిమీ, చొల్లంగిపేటలో 94.5మిమీ, కరపలో 75.5మిమీ, కాకినాడలో 66.7మిమీ, కోనసీమ జిల్లా అమలాపురంలో 65.5మిమీ, ఏలూరు నిడమర్రులో 65.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్టలో 65మిమీ,ఏలూరు ధర్మాజీగూడెంలో 64.5మిమీ వర్షపాతం చొప్పున భారీ వర్షాలు నమోదైంది.పలు జిల్లాల్లో 130చోట్ల 20మిమీ కంటే ఎక్కువ పిడుగులతో కూడిన మోస్తారు వర్షపాతం కురిసింది. మరో రెండు రోజుల వరకు ఈ భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసేందుకు అవకాశముందని తెలిపింది. సోమ,మంగవారాల్లో (5, 6తేదీల్లో) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు,ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు.. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందట. బలమైన ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. రానున్న రెండు రోజులు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41 మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా గోనవరంలో 42.7, నెల్లూరు జిల్లా సోమశిలలో 42.5, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.1 వైఎస్సార్ జిల్లా కమలాపురంలో 41.8, ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 41.6 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ.

# అకాల వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందన

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని సర్కార్ ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు పెద్దపీట వేసి వారికి అన్ని విధాలుగా అండంగా ఉంటుదన్నారు. విపత్తుల సమయాల్లో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తామని వెల్లడించారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేస్నకునే విధంగా అధికారులు వారికి సలహాలు, సూచనలు అందించాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పిడుగు పాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివిధ జిల్లా అధికారుతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంటనష్టాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలకు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఏపీలో ఆదివారం నాడు గాలివాన బీభత్సం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిశాయి. భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు సైతం నేలకొరిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ఆయా రహదారుల్లో రాకపోకలు సాగించేవారు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో పిడుగులుపడి ఏడుగురు, చెట్టు కూలి ఒకరు మరణించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. దీని ప్రభావంతో దాదాపు 50,000లకు పైగా ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిని ఉంటుందని ఓ అంచనా. మరోవైపు అరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ధాన్యం సకాలంలో మిల్లర్లు కొనుగోలు చేయని కారణంగానే నష్టపోయామని అన్నదాతలు వాపోయారు. వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి తోటలు నేలకొరిగాయి. మొక్కజొన్న రైతులు నిండా మునిగారు. భారీ గాలులు వీయడంతో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ఆర బెట్టిన పసుపు పంట వర్షానికి తడిసిపోవడంతో కర్షకులు లబోదిబోమంటున్నారు. పసుపు తడవడం వల్ల నాణ్యత దెబ్బ తిని ధర తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి వచ్చే అవకాశం లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ఢిల్లి : పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం. ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది. ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

# రేవంత్ సర్కార్ పట్టించుకోకపోతే.. కేంద్రమే రంగంలోకి దిగి పీక నొక్కే ప్రయత్నం చేస్తది!

సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాగం కలిగించేవారికి చట్టపరంగా కఠిన శిక్ష పడేవరకూ పోరాటం చేస్తామని అన్నారు. రోహింగ్యాలకు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రోహింగ్యాలపై దృష్టి పెట్టి పరిష్కరించకపోతే.. కేంద్ర ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగి.. సరైన సమాచారం తెప్పించుకొని పీక నొక్కే ప్రయత్నం చేస్తదని కీలక వ్యాఖ్యలు చేశారు.

### అభివృద్ధిపై కేంద్రమంత్రుల రియాక్షన్

అందాలు పోటీలతో పాటు ఇంకేం కాంపిటీషన్స్ నిర్వహించుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కానీ చట్ట వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి 17 నెలలు గడుస్తోందని.. ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. తక్షణమే ముందే ప్రకటించిన విధంగా ప్రతీ గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ లు కేంద్రం నిందులు వేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు.

# రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్: వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్

**టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక**


**ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి**

**టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య**

రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారని,

# పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



అందేలా చూడాలని స్పష్టం చేశారు. పిడుగు పాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలి: జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. రంగు మారినా ధాన్యం తీసుకోవాల్సిందే: అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు. రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు. విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. అధికారులు, సిబ్బందిని అభినందించిన సీఎం: జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలికాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు. అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.


# ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా వారికి ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోని వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయి లేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేవలం పదహారు నెలల్లో తమ ప్రభుత్వం రైతుల ఖాతాలకు రూ. 30 వేల కోట్ల నగదును బదిలీ చేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి సైతం బకాయిలు పెట్టి వెళ్లిన ఘనత గత ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులు నిర్మించామని చెప్పి..కాంట్రాక్టర్లకు సైతం బకాయిలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదని.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వమన్నారు. మనం పాలకులం కాదని సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు.. సమరమని అంటున్నారని మండిపడ్డారు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అంటూ కార్మిక జేఏసీ నేతలను ఆయన నిలదీశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని.. ఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందామన్నారు. మనం సమరం చేయడానికి ఇక్కడ లేమని.. ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడ ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దంటూ కార్మికల నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు.. బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. స్వీయ నియంత్రణనే దీనికున్న ఏకైక పరిష్కారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దంటూ కార్మిక సంఘాల నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేనని స్పష్టం చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పాడుకున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనమని పేర్కొన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దని సూచించారు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు.

# పాకిస్థాన్?కు చుక్కలే! మరో డ్యామ్? మూసివేత



ఉన్న బాగ్‌లిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీటిని వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు అందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. ఝీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతేకాకుండా జమ్ము కశ్మీర్‌లోని డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునే పనులను భారత్ వేగవంతం చేస్తోంది. బాగ్‌లిహార్, సలాల్ డ్యామ్‌లలో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టులను నిర్మించిన తర్వాత పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇలాంటి చర్యలపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పేది. సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాక్‌కు చెప్పకుండానే ఇప్పుడు భారత్, డ్యాంల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారత్ పెంచుకునే వీలు ఉంటుంది. గత గురువారం నుంచి రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను భారత్ మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ %చీనూజ% చూసుకొంటోంది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజను కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఇదే విధంగా పూడికతీత పనులు భారత్ చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం తగ్గుతుంది. పాకిస్థాన్‌లో వ్యవసాయ రంగం 80 శాతం సింధూ నదీ జలాలపైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ తీసుకుంటున్న చర్యలు దాయాదిపై పెను ప్రభావాన్ని చూపుతాయి. బురద తొలగింపు పనుల కోసం డ్యాంలలో ఉన్న నీటిని ఒకేసారి కిందకు వదలాల్సి వస్తుంది. అందుకే ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చీనాబ్ నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. పాకిస్థాన్ వైపు వరద లాంటి పరిస్థితి సంభవించింది.

పెద్ద ఎత్తు విద్యుత్ ఉత్పత్తి

సలాల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 690 మెగావాట్లు. బాగ్‌లిహార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 900 మెగావాట్లు. సలాల్ డ్యామ్‌ను 1987లో, బాగ్‌లిహార్‌ను 2009లో ప్రారంభించారు. అయితే వీటిలో బురద తొలగింపునకు గతంలో పాకిస్థాన్ ఒప్పుకోకపోవడం వల్ల వీటి సామర్థ్యం కంటే తక్కువగానే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంలో పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా కేంద్రం వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ ఆరు పూర్తయిన తర్వాత, జమ్ము కశ్మీర్ 10 వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. సింధు జలాల ఒప్పందం ప్రకారం పాక్‌కు కేటాయించిన మూడు నదుల్లో విద్యుత్ ఉత్పత్తి డ్యాంలను మాత్రమే నిర్మించే అవకాశం భారత్‌కు ఉండేది. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టడంతో భారత్ పెద్ద ఎత్తున నీటి నిల్వ ప్రాజెక్టులు చేపట్టవచ్చు. సింధూ జలాల ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.

# అవి సాధారణ మరణాలు కావు.. ప్రభుత్వ హత్యలే..

తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని విమర్శించారు.


ఐదుగురు రైతులు మృతి..

మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలపై సీఎం రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. ధాన్యం ఐదు కిలోల తరుగు తీస్తున్నారని.. దీనిపై యాక్షన్ ఏదని అన్నారు. తాలు, తరుగు పేరిట కోతలు పెడుతున్నారని.. ప్రభుత్వం నుంచి రైతులకు ధైర్యం చెప్పే మాటలు రావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్టు పెట్టీ మాట తప్పిన ఫలితమేమో ఈ అకాల నష్టం అనిపిస్తుందన్నారు. సీఎం మాట తప్పడం వల్లే ప్రకృతి పగ పట్టినట్లు కనిపిస్తోందన్నారు.

భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది..

### రైతుల బాధలు పట్టించుకోండి...

దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్‌పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు



చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.

సీబీఐ విచారణ జరపాలి...


పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## సుమతీ శతకంలో చేరని పద్యాలు

ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్ధంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి. ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య. కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సామున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబు చ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం. కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునను చీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం. కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం. కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళ్ళు మూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు. అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వాతెప్పుడో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు. తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు. ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ చైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీనాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్లయిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు. కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి. కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళులర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

# పదునైన వ్యూహంతో...

### 'కంపతార సెట్లు// కొట్టి అమ్ముకొని కడుపు నింపుకునే// కాలమొచ్చినది



సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు ఈ పాటను ప్రతీ నోట విన్నం. స్వరాష్ట్రం వచ్చినంక ఎక్కడా వినపడలే ఈ పాట. కానీ, తెలంగాణ ప్రజలు మళ్లీ ఈ పాట పాడుకునే రోజులొచ్చాయి. 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల// నా తల్లి బందీ అయిపోతుందో కనిపించని కుట్రల..' ఉమ్మడి పాలనలో ఈ పాట ప్రజల్లోకి ఎంతమేర పోయిందో మనందరికెరుకే. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక పల్లెలు పచ్చగా కళకళలాడినయి. ఇప్పుడు ఆ పల్లెలే మళ్లీ కన్నీరు పెడుతున్నయి. నా పల్లె తల్లి బందీ అయిపోయి యడాదినర్దమైతున్నది. ఎవరి చేతుల బందీ కాకుండా పల్లె కన్నీరు లేకుండా ఉన్న 'రోజులు, దశాబ్ది కాలం' నేడు బందీ అయిపోయింది. 'అమ్మా తెలంగాణమా// ఆకలికేకలా గానమా// అమ్మ నీకు వందనాలమ్మా// కమ్మని ప్రేమ నీదమ్మా'.. ప్రజాకవి, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న రాసి, పాడిన ఈ పాటను ప్రతి ఒక్కరూ విన్నారు. 'ఆకలికేకల గానాలున్నాయి, ఆపమని వందనాలు పెడుతున్న, మా మీద దయ చూప'మని కోరినందుకు ఉమ్మడి పాలకులు ఆయనపై కాల్పులు జరిపారు. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక ఆ ఆకలికేకల గానాలు ఆగిపోయినయి. 'పాలమూరులో కృష్ణమ్మ తల్లి// పాడుకున్నది ఆడుకున్నది// జూరాల వద్ద జూలలోగినది// శ్రీశైలం కొండలో శివతాండవం// సిందు లేసినది// కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు// గోదారమ్మ తెలంగాణను గోద్రాలు చేసి పోయిందమ్మా..' అంటూ తెలంగాణ సెలకలల్లో పంటకు గోదావరి నీళ్లివ్వలేదని, తెలంగాణలో పంటలు పండటం లేదని పాటల ద్వారా గద్దరన్న ధ్వజమెత్తారు. 'కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు' అంటూ కృష్ణా నది నీళ్లు గంటెడు కూడా తెలంగాణ పంటలకు పారుతలేవని ఆంధ్రా వలస పాలకుల పాలనను పాట రూపంలో నిరసించారు. తెలుగుగంగ పేరిట నాడు ఎన్టీ రామారావు తమిళనాడుకు నీళ్లిచ్చారే కానీ, తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని ఆంధ్రా పెత్తందారులను పాట ద్వారా ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వకపోగా.. రాజోలిబండ తూముల వద్ద పాలమూరుకు, కర్నూలుకు కత్తులు కట్టి కొట్లాట పెట్టిండ్రు. తెలంగాణ వచ్చేవరకు పాలమూరు పొలాలు పాడుబడ్డ బీళ్లేనన్నది మనందరికీ ఎరుకే. పాలమూరులో పంట పండని పొలాలను చూసి, వలస బతుకులను చూసి, కరువు నేల కాలాన్ని చూసి.. 'నేనెట్లా బ్రతుకుదు కొడకా//కరువైన పాలమూరులోనా//కూలో నాలో చేసి కూడు గడుపుదమంటే//పని లేక పల్లెల్లో పాడుబడ్డ దాన్నైతి..' అని నేను కూడా నా కలానికి పనిచెప్పాను. కొడుకును తలుసుకుంటూ, తన బతుకును గుర్తుచేసుకుంటూ దుఃఖంతో చేతగాని తల్లి పడే ఆవేదన ఈ పాటలో కనబడుతుంది. 'చేతనైత లేదు ఓ కొడకా//ఇంట్ల శంభు నీళ్లు లేవు నా కొడకా// దూరంగా ఉన్న నీళ్లు తెచ్చుకోవడానికి నాకూ చేతనైత లేదు గొంతారి పోతుంది నేను సస్తనో బతుకుతనో రా కొడకా..' అంటుంది వలసపోయిన కొడుకును తలుసుకుంటూ ఆ తల్లి. 1998/99 మధ్యలో రాసుకున్న పాటలు. 'తెలంగాణ తెలంగాణ తెలంగాణమా// మా బాధలల్ల తెల్లారే రోజు ఏదమ్మా తిననీకే తిండి లేక తాగనీకే కన్నీరు లేక//తిండి నీరు రెండు లేక తిప్పలెన్నో పడుతున్న, బాధలతో తల్లాడిలే పల్లె చూడమ్మా//తల్లి తెలంగాణమా..' తెలంగాణ ప్రజల బాధలు ఏ రోజు తీరుతాయోనని, ఆ రోజు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసిన రోజులవి. 'ఓ.. వానమ్మ ఆకాశం పైన ఆగవా//నీకోసం మేము చూస్తున్నాం// పైనుంచి పడవమ్మ ప్రాణాలు ఏమి పోవు గాని// పైరు కన్నా ప్రాణం పోయి వానమ్మ //మా ప్రాణాలన్నా నిలపరాదే వానమ్మ//చెరువు కుంటలెండిపాయే// బాయి గుంతలు బంగా మాయే// చినుకు లేక నేల చిన్నపాయే వానమ్మ // పశులు పక్షులు గొంతులెండి గోస పడుతున్నాయి వానమ్మ..' అని నేను కూడా రాశాను. గోరటి వెంకన్న నోటి వెంట జాలువారిన నీటి పాటలు ఎన్నో. 'వాగు ఎండి పాయరో// పెద్దవాగు తాడి పేగు ఎండిపాయరో// గోదారి గోదారి ఓహో పారేటి గోదారి// చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి మా భూమి// తెలంగాణ భూమి..' అని గోరటి వెంకన్న రాశారు. 'తలాపున పారుతుంది గోదారి//నీ సెను నీ సెలుక ఎడారి// రైతన్న నీ బతుకు అమాస// ఎండబెట్టి చూస్తుండ్రు తమాషా..' తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలాంటి ఎన్నో పాటలను ప్రజాకవులు రాశారు. 'వానమ్మ వానమ్మ వానమ్మ// ఒక్కసారన్న వచ్చి పోవే వానమ్మ// చెరువుల నీళ్లు లేవు// సేలల్లో నీళ్లు లేవు నిన్ను నమ్మిన రైతు// కళ్లల్లో నీళ్లు లేవు..' అంటూ ప్రజాకవి, ప్రజా వాగ్గేయకారుడు జయరాజన్న రాశారు. 'తెలంగాణలో రైతుల కండ్లల్లో నీళ్లు లేవు.. ఏడ్సి ఏడ్సి మనిషి ఒంట్లో కూడా నీళ్లు ఆరిపాయే. వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా. తెలంగాణలో జీవనదులు ఎన్ని ఉన్నా చెరువులు ఎండిపోయి, జీవమున్న సెలకలు జీవం లేని సెలకలు అయినాయి' అని వరుణ దేవుడిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలా ఎందరో ప్రజా కవులు ఎన్నెన్నో పాటలు రాశారు. తెలంగాణ కరువుకు బాణీలు కట్టారు. కానీ, తెలంగాణ స్వప్నం సాకారమయ్యాక పదేండ్లలో కరువు పరార్ అయ్యింది. ఒక్కటంటే ఒక్క పాట కూడా వినిపించలె. మళ్లీ ఇప్పుడు ఆ పాటలను రాయాల్సిన, పాడుకోవాల్సిన గత్యంతరం పట్టడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం.

# ఉమ్మడి చితిపేర్పు




'యుద్ధం' రెండక్షరాల మాటే, 'శాంతి' కూడా అంతే! విచిత్రంగా, చావుబతుకులు రెంటినీ ఇముడ్చుకున్నవి కూడా ఆ రెండేబీ జీవన ప్రవాహానికి రెండు వైపులా కాపుకాసే తీరాలూ, మనిషిని ఇరువైపులా మోహరించిన భిన్న ధ్రువాలూ అవేబీ వాటి మధ్యనే మానవ సంచారం. లియో తొలు స్తాయ్ 'వార్ అండ్ పీస్' పేరుతో, నిర్దిష్ట స్థలకాలాల నేపథ్యంతో రచించిన ఐతిహాసిక నవలలో మార్చి మార్చి జరిగే ఆ సంచారాన్ని అత్యద్భుతంగా, ఆర్ద్రంగా కళ్ళకు కట్టిస్తాడు. యుద్ధమూ, శాంతీ మనిషితోనే పుట్టి ఉంటాయి. బహుశా మనిషి తొలి యుద్ధం సాటిమనిషితో కాదు, ప్రకృతి శక్తులతో! అది బతకడానికి మొదలైన యుద్ధంబీ మనుషులొకరి నొకరు చంపుకునే యుద్ధం ఆ తర్వాత వచ్చిందిబీ నాగరికత ముదిరినకొద్దీ అది మహాయుద్ధాల స్థాయికి చేరింది. శాంతి అన్నది యుద్ధమనే రెండు క్రూర సింహాల మధ్య ఇరుక్కున్న బెదురుచూపుల లేడికూనా, మండు టెడారిలో అక్కడక్కడ మరులుగొలిపే శీతలజలచ్ఛాయా అయింది. మనిషి ఒంటిగా ఉన్నప్పుడు బతకనిచ్చే, బతుకునిచ్చే శాంతినే కోరుకుంటాడుబీ పదిమందిలో ఒకడైనప్పుడే యుద్ధపిపాసి అవుతాడు. ఈ చంచలత్వం మనిషి స్వభావంలోనే ఉంది. తన శాంతి యుత అస్తిత్వానికే చేటు వచ్చినప్పుడు చావో, రేవో తేల్చుకోవాలనుకోవడం సహేతుకమేబీ కానీ ఏదో ఒక విస్తరణ దాహంతో రక్తపుటేరులు పారించడంలోనే ఎక్కువ చరిత్ర మూటగట్టుకున్నాడు. తన లక్షల సంవత్సరాల మనుగడలో శాంతియుత సహజీవనంపై ఇంతవరకు ఏకీభావానికి రాలేక పోయాడు. అతని అనేకానేక విజయాలను నిలువునా వెక్కిరించే మహా వైఫల్యం అదే. ప్రకృతి ప్రణాళికలో లేని బలవంతపు చావును కొని తెచ్చుకునే వికటించిన తెలివి మనిషిది. ప్రపంచ సాహిత్యంలోని అనేక శిఖరాయమాన రచనల్లో యుద్ధమే ఇతివృత్తం. దేశ కాలాలు, భాషా సంస్కృతులు వేరైనా అవి ఒక్కలానే యుద్ధభాష మాట్లాడాయి, యుద్ధ సంస్కృతిని చిత్రించాయిబీ యుద్ధం తెచ్చిపెట్టే అపార విధ్వంసంపై, సృష్టించే దుఃఖసముద్రాలపై ఒక్క గుండెతోనే స్పందించాయి. యుద్ధాలను గర్హించే పాత్రలకూ, ఆకాశానికెత్తే పాత్రలకూ కూడా ఒకే గౌరవాన్ని కట్టబెట్టాయి. యుద్ధాలు తగవంటూనే పోరాడి ప్రాణాలు బలిపెట్టిన వీరులకు హారతి పట్టాయి. మహాభారతాన్నే తీసుకుంటే, యుద్ధం వద్దన్నవారు కూడా యుద్ధంలోకి దిగిపోయినప్పుడు, విదురుడొక్కడే ఒంటరిగా ఒడ్డున మిగిలిపోతాడు. అంతవరకు కురుపాండవులుభయుల శ్రేయస్సునూ కోరుకున్న భీష్మ పితామహుడు యుద్ధంలో పాండవ పక్షాన్ని నిర్దాక్షిణ్యంగా నరికి పోగులుపెడతాడు. చస్తే యుద్ధంలోనే చావాలి, ఇంట్లో రోగమొచ్చి చావడం కన్నా పాపమేదీ ఉండదని ఉద్బోధిస్తాడు. అర్జునుడు తనను చంపుతానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ప్రాణభయంతో వచ్చి తనను కలిసిన సైంధ వునితో ఆచార్య ద్రోణుడూ అదే అంటాడుబీ 'మృత్యువుకెందుకు భయపడుతున్నావు, వెళ్ళి యుద్ధం చేయి, ఎవరూ భూమ్మీద శాశ్వతం కాదు, అందరూ పోయేవాళ్ళే' నంటాడు. 'వార్ అండ్ పీస్'లో మరియా దిమిత్రెవ్నా అనే పాత్ర, తన కొడుకులు నలుగురు సైన్యంలో ఉన్నారనీ, అయినా తనకు చింత లేదనీ, చావనేది ఇంట్లో పడుకుని ఉన్నా వస్తుందనీ సగర్వంగా అంటుంది. యుద్ధానికి ఎందుకు సిద్ధమవుతున్నావని పియర్ అనే పాత్ర తన మిత్రుడు ప్రిన్స్ ఆంద్రైని అడిగినప్పుడు, 'ఏమో, ఎందుకో నాకే తెలియదు, ఇప్పుడు జీవిస్తున్న జీవితం నాకు నచ్చడంలే'దని అతనంటాడు. హోమర్ కృతి 'ఇలియడ్'లో ట్రాయ్ రాకుమారుడు హెక్టర్, అర్జునుడిలానే యుద్ధాన్ని ద్వేషిస్తాడు, తన భార్య శత్రువుకి బానిసగా చిక్కి ఊడిగం చేసే దృశ్యాన్ని ఊహించుకుని కుంగిపోతాడు, అయినా సరే యుద్ధం చేసి అఖిలీస్ చేతిలో మరణిస్తాడు. అఖిలీస్ చంపడంలోనే వెర్రి ఆనందాన్ని అనుభవిస్తాడు, అదే ఉత్తమోత్తమ పుణ్యకార్యమనుకుంటాడు, ఆ రోజుకి యుద్ధమైపోయాక మళ్ళీ మనిషై పోతాడు. తను రథానికి కట్టి ఈడ్చుకొచ్చిన హెక్టర్ మృతదేహాన్ని యాచించడానికి అతని తండ్రి ప్రియామ్ వచ్చినప్పుడు, అతణ్ణి సగౌరవంగా ఆహ్వానించి శవాన్ని అప్పగించి పంపిస్తాడు. యుద్ధవ్యతిరేకతా, యుద్ధప్రియత్వాల మధ్యబీ మానుష, అమానుషత్వాల మధ్య మనిషి ఊగిస లాట ఆశ్చర్యం గొలుపుతుందిబీ క్షతగాత్రుడై పడున్న శత్రువీరుడు ఆంద్రైని చూసి నెపోలియన్ గుండె కరుగుతుంది. తన చేతిలో మరణించిన వాలిపై పడి తారా, రావణునిపై పడి మండోదరీ హృదయ విదారకంగా రోదిస్తున్నప్పుడు రాముడు ద్రాన్పడి ఉండిపోతాడు. ఏ యుద్ధంలోనైనా విజేతలు, పరాజితులన్న తేడా కేవలం సాంకేతికమేబీ అంతిమ విజయం మృత్యు, విధ్వంసాలదే! విజేత పక్షానికి చెందిన గర్భవతి ఉత్తర, భర్త అభిమన్యుని మరణానికి కన్నీరుమున్నీరవుతుంది. ఉప పాండవులను పోగొట్టుకున్న ద్రౌపది కడుపుకోతా, నూరుగురు కొడుకులను కోల్పోయిన గాంధారి గర్భశోకమూ ఒక్కటే అవుతాయి. నివాసాలు శ్మశానాలవుతాయి, ఊళ్ళు కాలిబూడిదవుతాయి,కొంపలు కొల్లేరవుతాయి, ఖజానాలు ఖాళీ అవుతాయి, శవాల గుట్టల మధ్య బతికున్నవాళ్లు జీవచ్ఛ వాలవుతారు. గాంధారి శోకం శాపమై యదువంశాన్ని పట్టి కుదుపుతుంది, యుద్ధం ఇంకో యుద్ధానికే బీజావాపమవుతుంది, విధ్వంసం మరో విధ్వంసానికే దారి తీయిస్తుంది. శాంతి, రెండు యుద్ధాల మధ్య విరామ చిహ్నామవుతుంది. ఎంతో ఎదిగామనుకునే ఈ రోజున కూడా యుద్ధానికీ,

# మే 20 నా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




నంద్యాల : : కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు నష్టం కలిగించే 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని 2025 మే 20వ తేదీన జరుగు దేశవ్యాపిత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం అధ్యక్షతన సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న 44 కార్మిక చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే పద్ధతిలో 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్ లు గా విభజించి కార్మికులను పెట్టుబడిదారుల కు, పారిశ్రామికవేత్తలకు కట్టు బానిసల్లాగా పని చేసే లాగా చేస్తున్నాయని పార్లమెంట్లో నామమాత్రంగా చర్చ కూడా జరపకుండా బిజెపి ప్రభుత్వం బిల్లుకు కాంగ్రెస్ టిడిపి వైఎస్ఆర్సిపి కూడా మద్దతు ఇచ్చాయని పార్లమెంట్లో వామపక్షాలు, డీఎంకే మాత్రమే వ్యతిరేకించాయని లేబర్ కోడ్స్ వల్ల కార్మిక వర్గానికి అన్యాయం జరిగితే సివిల్ కోర్టుల కు వెళ్లే హక్కు కోల్పోతుందని కార్మికుల హక్కుల కాలా రాయడానికే లేబర్ కోడ్స్ తీసుకొస్తున్నారని లేబర్ కోడ్ లు అమలు జరిగితే వేతనాల చెల్లింపు చట్టం రద్దమవుతుందని, కనీస వేతనాలు చట్టం రద్దు, అవుతుందని బోనస్ చెల్లింపు చట్టం సమాన పనికి సమాన వేతన చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. వీటన్నిటినీ నిర్వీర్యం చేయడానికి బిజెపితో పాటు కార్పొరేట్ లు ఆదాని, అంబానీ రిలయన్స్, టాటా, బిర్లా లకు దాసోహం చేసేందుకే వారికి అనుకూలంగా లేబర్ కోడ్ లు తెచ్చిందని యావత్తు కార్మిక చట్టాల్లో సారాన్ని పిండి సారం లేని లేబర్ కోడ్స్ పిప్పిని మన ముందుకు తీసుకురావడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో పార్లమెంట్లో తమకు ఉన్న మెజార్టీతో లేబర్ కోడ్ ల ను ఆమోదం ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటే పార్లమెంటు బయట కార్మిక సంఘాలుగా ప్రతి సంవత్సరం సమ్మెలు సాగిస్తుంనాయని జైలు బరో లాంటి భారీ పోరాటాలు సాగిస్తున్నామని ఫలితంగా ఇప్పటివరకు కేంద్రం వెనక్కు తగ్గవలసి వచ్చిందన్నారు. గత నాలుగేళ్లలో అమలు చేయలేక పోయింది ఇది కార్మిక వర్గ ఐక్య పోరాటంగానే చేసాము మరలా బిజెపి కేంద్ర ప్రభుత్వం తమ ప్రయత్నాలను ముమ్మరం చేసింది లేబర్ కోడ్ లు అమలు చేయటానికి రంగం సిద్ధం చేస్తుందని దీని అడ్డుకోవడానికి కార్మిక వర్గాన్ని నిరవధిక పోరాటాలకు సిద్ధం కావాలని లేబర్ కోఢ్ ల కు వ్యతిరేకంగా జరిగే సమరశీల పోరాటాల్లో కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించేందుకు 2025 మే 20న సార్వత్రిక సమ్మెకు దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఇందులో సిఐటియు,ఐ ఎన్ టి యు సి, ఎ ఐ టి సి, హెచ్ ఎం ఎస్, ఏ ఐ యు టి యు సి, టి యు సి సి, ఏ ఐ సి సి టి యు, ఎల్ పి ఎఫ్, యు టి యు సి, లాంటి దేశవ్యాప్త కార్మిక సంఘాలు ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఈ సమ్మెను కార్మిక వర్గం ఐక్యంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేఎండి గౌస్, ఎల్లయ్య, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి లు వెన్న.బాలవెంకట్, డి.లక్ష్మణ్ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.నాగమణి, జి.రమణ కుమారి, రాము నాయక్, వెంకట్ లింగం జిల్లా నాయకులు భాస్కర్, మధు , పద్మ, గోపాలకృష్ణ, పుష్పవతి తోపాటు జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కౌన్సిల్

## 4వ.వార్డులో నూతన బోరు ఏర్పాటు.



ఆత్మకూరు : (భూమి పూజ చేసి ప్రారంభించిన కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, టిడిపి పట్టణ అధ్యక్షుడువేణుగోపాల్,సరోజమ్మ) నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలంలోనీ స్థానికపురపాలక సంఘం పరిధిలోని



4వ.వార్డులో నూతన బోరు ఏర్పాటు చేయటానికి మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎం ఏ రషీద్, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, సరోజమ్మ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. వేసవికాలంలో నీటి కొరత ఏర్పడకుండా నూతన బోర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల శ్రేయస్సు కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుట.



ఆత్మకూరు : నా పై నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నన్ను నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా కష్టాన్ని గుర్తించి నాపై అభిమానంతో ఎంతో నమ్మకంతో రాష్ట్రస్థాయిలో నన్ను రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా పోస్ట్ ఇప్పించి నన్ను గౌరవించిన నా ప్రాణ సమానమైన శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు, అన్నా నేను మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను, మీ అడుగులో అడుగు వేసి నడుస్తాను, మీరు ఇప్పించిన ఈ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేసి మీ పేరు నిలబెడతానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలు పూర్తిగా మద్దతు ఇచ్చే విధంగా ముస్లిం మైనార్టీలతో పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపుకు అనునిత్యం కృషి చేస్తాను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర మైనార్టీలకు ప్రతినిధిగా మైనార్టీ సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ ఈ మైనార్టీ వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి మైనార్టీలకు న్యాయం జరిగే విధంగా పోరాడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తికి మించి కృషి చేస్తాను. అదేవిధంగా నాకు రాష్ట్రస్థాయిలో రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా పదవి రావడానికి కృషి చేసినటువంటి నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు గౌరవనీయులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కి, నాకోసం ప్రత్యేకంగా చొరవ చూపినటువంటి ఎమ్మెల్సీ ఇసాక్ భాష కి, కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అన్న కి, ఆంధ్ర రాష్ట్రం మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు అంజాద్ భాష కి, నన్ను తన కమిటీ లోకి ఆహ్వానించి స్థానం కల్పించినటువంటి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా కి, , అదేవిధంగా నా శ్రేయోభిలాషి అయినటువంటి మాజీ శాసనసభ్యులు హాఫీస్ ఖాన్ అన్నకి మరియు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

## రూ 5 లక్షల ప్రమాదబీమా డబ్బును అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

(మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గార్ల సహకారంతో)



మహానంది మే 04. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం ఆర్.ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మన్యం నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గార్ల సహకారంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5 లక్షల బీమా డబ్బును అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి .

## అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు మృతి పలువురు నాయకులు సంతాపం




ఆలూరు : ఆలూరు పట్టణం కోట వీధిలో నివాసం ఉంటున్న టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు స్వామి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల ఆలూరు టీడీపీ ఇంచార్జీ వీరభద్ర గౌడ్, ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు నాయకులు, బంధువులు, స్నేహితులు, కార్యకర్తలు , నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టివ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు.

## శ్రీ నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



: కడప :శ్రీ నారాయణ విద్యాసంస్థలు విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్స్ కోసం సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న రాని కడప కలెక్టరేట్ లో జడ్పీ సీఈవో ఓబులమ్మ కి ఆర్ ఎస్ ఎఫ్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. జడ్పీ సీఈవో ఓబులమ్మకి వినతి ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే అక్రమ అడ్మిషన్లు చేపడుతూ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారని తక్షణమే స్కూలు గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం మండలం పెద్ద చెప్పాలి రోడ్డు నందు కొండాయపల్లెలో మండల ప్రాథమిక పాఠశాల ఎదురుగా కనీసం 30 అడుగుల దూరంగా కూడా లేని ప్రాంతంలో శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యాశాఖ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి, యాజమాన్యంతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై ఆర్థిక లాభాదేవుల కారణంగానే పర్మిషన్ ఇచ్చారని కమలాపురంలో ఒక చర్చ జరుగుతుందని గుర్తు చేశారు సాధారణ ఫీజులు, కేరళ టీచర్స్, కార్పొరేట్ స్థాయి విద్య ఇలా అనేక ప్రలోబలకు గురి చేస్తున్నారు ఇక్కడ పాఠశాల ఏర్పాటు కావడం కారణంగా కొండాయపల్లె, దేవరాజు పల్లి, ఈడిగపల్లి, జంగంపల్లె, కొండాయపల్లె ( ఎస్ సి ) , జీవంపేట, పెద్దచెప్పలి నందు నాలుగు పాఠశాలలు, పూర్తిగా కనుమరుగై పోతున్నాయి ఎల్లారెడ్డి పల్లి ( ఎస్ సి), ఎల్లారెడ్డి పల్లి, అప్పారావు పల్లి, జీవంపేట ( ఉర్దూ), ఎల్లారెడ్డి పల్లి ( ఎస్ సి) పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయాలకు గండి కొట్టడమే కాకుండా ప్రభుత్వమే విద్యా సంస్థలకు అడ్మిషన్లు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదము ఉందన్నారు ఒక్క పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని ప్రణాళికలు వేస్తుంటే ప్రభుత్వానికి కమలాపురం ఎంఈఓ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందన్నారు తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు స్పందించిన జడ్పీ సీఈవో ఓబులమ్మ వినతి పత్రాన్ని డీఈవోకి పంపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు శివ నాయకులు నాగ, వంశీ, సన్నీ,రాము,రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా లక్కీ డ్రాప్స్ టీ అండ్ సమోసాస్ కేఫ్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమి నాయకులు



తిరుపతి: తిరుపతి ఎం ఆర్ పల్లి లోని వైకుంఠపురం ఆర్చ్ వద్ద చంద్రగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు డి.వి.రమణ నూతనంగా లక్కీ డ్రాప్స్ టి అండ్ సమోసాస్ కేఫ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమి నాయకులు హాజరవడం జరిగింది. ముందుగా భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేడసాని పురుషోత్తం నాయుడు గారు,తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర పాలక అధ్యక్షులు శంకర్ నారాయణ గారు(చిన్నబాబు), చంద్రగిరి జనసేన పార్టీ సీనియర్ నాయకులు గోపీనాథ్ రాయల్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎన్డీఏ కూటమి నాయకులు లక్కీ డ్రాప్స్ టీ అండ్ సమోసాస్ కేఫ్ ఆహార పదార్థాలను రుచి చూడడం జరిగింది. అనంతరం కేఫ్ నిర్వాహకులు డి.వి.రమణకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టండి.

- రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్



కర్నూలు : ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రవేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టలని రిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. లిరిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ లిజిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ విద్యారంగాన్ని వ్యాపార వేదికగా మార్చుకొని విద్యార్థులపై ఆర్థిక భారం అవుతున్న విద్యాసంస్థలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరానికి ముందుగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టం వచ్చినట్లు రంగు రంగు కరపత్రాలను పంచుతూ తప్పుడు ప్రచారము చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభలకు గురిచేస్తూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని అలాచేస్తున్నా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల జిల్లా లోని విద్యాశాఖ అధికారులు ఏమి తెలియనట్లుగా వ్యవహరించడాన్ని చూస్తూ ఉంటే ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్నట్టు అర్థం అవుతుందని తెలిపారు. అక్రమ అడ్మిషన్లు చేయడమే కాకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, బెల్ట్, షూ, మరియు ఇతర స్టేషనరీలు తప్పనిసరిగా మా స్కూల్లోనే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులనూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఇలా చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని. విద్యా సంస్థల అవలంబిస్తున్న ధోరణిని నియంత్రించకపోతే భవిష్యత్తులో కార్పొరేట్ విద్యాసంస్థలపై అడ్మిషన్ల పేరుతో పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని టార్గెట్ ఇచ్చి మరి ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని నియంత్రించకపోతే భవిష్యత్తులో చిన్న బడ్జెట్ ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మధు. ప్రవీణ్. రాజేష్ లు పాల్గొన్నారు.

## 4 కోట్ల తో అభివృద్ధి పనులకు శ్రీకారం.

- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



ఆదోని : : ఆదోని మండల పరిధిలోని పెద్ద పెండేకల్ గ్రామము నుండి సుమారుగా 4 కిలో మీటర్ల మేర 4 కోట్ల నిధులతో నూతన బిటి రోడ్డు అభివృద్ధి పనులను భూమి పూజ చేసి ప్రారంభించిన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ ఈరోజు ఈ రోడ్డు వేయటం ద్వారా 4,5 గ్రామాల ప్రజలకు నేరుగా కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లే సదుపాయం ఏర్పాటు అవుతుంది. ఈ రోడ్డు మీద వెళ్తే కర్నూలు దూరం కాస్త తగ్గి ప్రజలకు ఉపయోగకారంగా ఉంటుందని తెలియజేసారు. ఆదోని పట్టణాన్ని అభివృద్ధి చేయడం ఎంత ముఖ్యమో గ్రామాల్లో కూడా అదే మాదిరిగా అభివృద్ధిని చేయడం అనేది చాలా ముఖ్యమని ఆ పని మీదే మా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు సరిగా లేనప్పటికీ ఏదో ఒక పథకం ద్వారా ఆదోనికి నిధులు తెచ్చి కచ్చితంగా ఆదోని పట్టణాన్ని ఆదోని మండలాన్ని అభివృద్ధి చేసి ఆదోని నియోజకవర్గానికి అంకితం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి గారు తెలియజేశారు.



## షర్మిలమ్మ జిల్లా పర్యటనను విజయవంతం చేయండి



కర్నూలు : : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిలమ్మ పర్యటనలలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు ఎండ్లూరి లాజరస్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తగా ఉండాలి

నంద్యాలలో రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో టోపీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల రూరల్ తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి




నంద్యాల. వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్య శ్రీనివాసులు రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవందేర్ రెడ్డి, గంగధర్ రెడ్డి , పి.వెంకటేశ్వర్లు అనుముల శ్రీనివాసులు ,ఎలిజబెత్ రాణీ రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూపాల్,రమేష్ ,బాలకృష్ణ శివ ,చిన్నబుజ్జి , అభిమన్యు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.




## పంచాయితీ కార్యదర్శులు సర్వే లపై ప్రత్యేక దృష్టి పెట్టండి..!!

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి..!!

కే వి బి పురం మండలం ఎంపీడీవో మాలతి



కేవీబీపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 12 రకాల సర్వేలు పూర్తి అవుటకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కేవీపీ పురం మండలం ఎంపీడీవో మాలతి ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశహాల్లో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో మాలతి ఏర్పాటు చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ముందుగా పంచాయతీ కార్యదర్శులను పరిచయం చేసుకొని ఏ ఏ పంచాయతీలో పనిచేస్తున్నారో వివరాలు రాబట్టారు. అనంతరం సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని 19 సచివాలయ పరిధికి 39 గ్రామపంచాయతీలో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో మాలతి ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు విధుల్లో సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏవో రాధా రాణి ఈవో పి ఆర్ డి వల్లి పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల పరిశీలన

ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు పంప్ హౌస్ వరకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు..



అనంతపురం, : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు పంప్ హౌస్ వరకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పరిశీలించారు. సోమవారం ఉరవకొండ పట్టణం మరియు చిన్నముష్టూరు గ్రామం వద్దనున్న హంద్రీనీవా ప్రధాన కాలువ వంతెన నుండి కాలువ మీద లత్తవరం బ్రిడ్జి, పిసి.ప్యాపిలి, వజ్రకరూరు మండలంలోని రాగులపాడు పంప్ హౌస్ వరకు కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ని, మండలంలోని లత్తవరం గ్రామంలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ వెడల్పు పనులు గురించి, ఎన్ని చెరువులకు కాలువ ద్వారా నీరు అందిస్తున్నారు, పంప్ హౌస్ లో ఎన్ని రోజులు నీటిని పంప్ చేస్తారు, తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాగులుపాడు వద్ద హెలిప్యాడ్, సభ నిర్వహించేందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్, ఆర్బి ఎస్ఈ రాజగోపాల్, సిఐలు చినగోస్, మహానంది, రాజు, మస్తాన్, కెనాల్ ఇన్చార్జ్ డిఇ పివి.రమణ, తహసీల్దార్లు మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, జెఈలు సురేష్ నాయక్, భార్గవి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి


మానవీయ సేవలలో అగ్రగామిగా అత్యున్నత పనితీరును చూపిన చదలవాడ

విజయవాడ, : మానవీయ సేవల్లో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్టేట్ చదలవాడ నాగరాణి ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు. ఇటీవల ముంచెత్తిన వరదలలో స్థానిక ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో నాగరాణి చేసిన కృషి గుర్తింపుగా 2023%-24, 2024-%25 సంవత్సరాలకు గాను రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర తుఫాను పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు. బుడమేరు వరద ముంపు బాధితులకు అండగా దాదాపు వారం రోజుల పాటు విజయవాడకు పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వరద భాదితుల సహాయార్థం పెద్దయెత్తున నిధులు సమకూర్చి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకుకి అందించి మరికొందరికి ప్రేరణగా నిలిచారు. నాగరాణి అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సహజ విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఫస్ట్ఎయిడ్ శిక్షణా కార్యక్రమాలు, వృక్షారోపణ కార్యక్రమాలు వంటి అనేక మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉంది.ప్రపంచ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవాల సందర్భంగా మే 8న విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్లో నిర్వహించనున్న కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ నాగరాణికి ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. 1920లో పార్లమెంట్లో ఆమోదించబడిన చట్టం ద్వారా స్థాపించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 1954లో సవరణ అనంతరం జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తున్నారు. చదలవాడ నాగరాణి అందుకోనున్న ఈ అవార్డు, రాష్ట్రవ్యాప్తంగా మానవతా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న సేవాభిమానుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ఎంపీడీవో మాలతి ని సత్కరించిన టిడిపి నేతలు, ఉపాధి సిబ్బంది



కేవీబీ పురం : కె వి బి పురం మండలం ఎంపీడీవో మాలతి ని సోమవారం ఎంపీడీవో ఛాంబర్ లో టిడిపి నేతలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది వేరువేరుగా శాలువాతో ఘనంగా సత్కరించారు. కెవిబిపురం మండల ఎంపీడీవో గా మాలతి శనివారం బాధ్యతలు చేపట్టిన సంగతి పాఠకులకు విధితమే. సోమవారం తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సైతం ఎంపీడీవో మాలతిని ఘనంగా శాలువాతో సత్కరించారు. టిడిపి నేతలు సత్యవేడు నియోజకవర్గం యువ నేత డాక్టర్ రమేష్ బాబు, రాయిపేడు సర్పంచ్ బాలాజీ ఛెంగా రెడ్డి, ప్రొఫెషనల్ వింగ్ సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షులు కంద స్వామి, యువ నేత అయ్యప్ప ప్రొఫెషనల్ వింగ్ కెవిబిపురం మండల అధ్యక్షులు నీరువాయి ప్రవీణ్ కుమార్, డేవిడ్ శివరావు నాగరాజు రెడ్డి పరంధామ్ రెడ్డి మాజీ ఎంపిటిసి వెంకటేష్ సుధాకర్ దాము, అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాస్కరయ్య జేఈ భాస్కరరావు టెక్నికల్ అసిస్టెంట్లు జిసి వెంకటయ్య యోగరాజు గాయత్రి



కంప్యూటర్ ఆపరేటర్లు జయశ్రీ ఇనయ తుల్లా, ఫీల్డ్ అసిస్టెంట్లు మనోహర్ నరేంద్ర బత్తయ్య అఖిల్ మహేష్ తదితరులు ఉన్నారు

## ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ



జూపాడుబంగ్లా : అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండా నాక వాననక ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా న్యూస్ కవరేజ్ నిమిత్తం వెళ్తుంటారని, కొన్ని సందర్భాలలో గంటల తరబడి ఎండలలో న్యూస్ కవరేజ్ చేయవలసి ఉంటుందని, అలాంటి సందర్భాలలో జర్నలిస్టులకు ఈ టోపీలు ఎంతగానో ఉపయోగపడతావన్నారు. అనంతరం అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో జర్నలిస్టులకు వడదెబ్బ తగలకూడదని దేశంతో మా ఆల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ చేయడం జరిగిందని, అందులో భాగంగానే నేడు ఎమ్మార్వో చంద్రశేఖర్ నాయక్, మరియు ఎంపీడీవో గోపికృష్ణ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందని సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్ర, హౌసింగ్ ఏఈ జ్యోతి, ఏపీఎం అమ్మమ్మ, మరియు జర్నలిస్టులు గోవర్ధన్, నాగభూషణం,నజీర్, రామకృష్ణ,చంద్రశేఖర్, నాగేశ్వరరావు, సురేంద్ర,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం సంకల్పం -మంత్రి నారాయణ

రాష్ట్ర వ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక

పేద మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యం

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

రాష్ట్రంలోనే మొట్టమొదటి తృప్తి కాంటీన్ నెల్లూరులో ప్రారంభించిన మంత్రి

మంగళహారతితో ఘన స్వాగతం పలికిన మెప్మా మహిళలు

సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ స్మార్ట్ స్ట్రీట్ ప్రయోగం







నెల్లూరు,: పేద మహిళలకు చేయూతనిచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో 12.5 లక్షల వ్యయంతో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. కాంటీన్ నిర్వహణ పై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి కాంటీన్ ప్రారంభించటం చాలా తృప్తిగా ఉందన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్రం లోనే తొలి తృప్తి కాంటీన్ నెల్లూరు లో ప్రారంభించామని, సారా ప్రాజెక్టు టై అప్ తో నలుగురు మెప్మా మహిళలతో కాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది మెప్మా మహిళలతో 700 కాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30 వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు. ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, ప్రభుత్వం తరపున వారికి చేయూతనిచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం కాంటీన్ లో తొలి బోణీ చేసారు .కాఫీ ,టీ అమ్మి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించారు .అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్ , మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,తాజా మాజీ కార్పొరేటర్లు ,మెప్మా మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపిటిఎఫ్

రాష్ట్ర నాయకులు ముత్యాలప్ప





ధర్మవరం : రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం పాత తాలూకా కేంద్రంలో జోనల్ బాధ్యులు బలరాముడు అధ్యక్షతన ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు బికే ముత్యాలప్ప మాట్లాడుతూ ఉపాధ్యాయ అపరిస్కృత సమస్యలు అయిన పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని 30 శాతం ఐ ర్ ప్రకటించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఎ లను మంజూరు చేయాలని తెలిపారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 రద్దు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తుంటే ఆ జీవో ను రద్దు చేయకుండా గతంలో ఆరు రకాల ఉన్న పాఠశాలను ఇప్పుడు మరీ 9 రకాల పాఠశాలలుగా మారుస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ అనేక అసంబద్ధ విధానాలతో మొత్తానికి ప్రభుత్వ పాఠశాలలనే మూసివేసే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కోరకం పాఠశాలలో ఒకరకమైన విద్యార్థి, ఉపాధ్యాయనిష్పత్తిని పాటిస్తూ అందరికీ సమాన విద్య హక్కును ప్రభుత్వం కాలరాస్తున్నది అని మండి పడ్డారు. మున్సిపల్ పాఠశాలలు తీవ్రమైన ఉపాధ్యాయుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని అప్గ్రేడ్ అయిన పాఠశాలలకు హెచ్ఎం, ఉపాధ్యాయ పోస్టులు కేటాయించి, విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు జోనల్ బాధ్యులు బలరాముడు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరి పాటిస్తున్నదని, అనేక అసంబద్ధ విధానాలతో ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలను జరపాలని ప్రయత్నం చేస్తుందని, బదిలీలలోనీ అసంబద్ధ విధానాలను తొలగించి అందరికీ సమన్యాయం చేసే విధంగా బదిలీలు జరపాలని తెలిపారు. ఆ తర్వాత వివిధ డిమాండ్లతో కూడిన మెమొండమును స్థానిక తహసిల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ పరిధిలోని వివిధ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, శివానంద, శ్రీనివాసులు, జగదీష్, బాలయ్య, నరసింహులు, హరిప్రసాద్, గోపాల్, శంకర్ నారాయణ, వాసు, కుమార్, రవికుమార్, హేమంత్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి వెంకటేష్ నాగప్ప, బయన్న, దుర్గాప్రసాద్, సుదర్శన, ఓబులేష్ , 100 పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి



బుక్కరాయసముద్రం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారుల నుండి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. సోమవారం ఉదయం బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్ట వద్దనున్న శ్రీ అనంత షిరిడి సాయి కళ్యాణ మండపంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి తో కలిసి ప్రజల నుంచి అర్జీలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, సివిల్ సప్లైస్ డి.ఎం. రమేష్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 506 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కావున జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు అర్జీదారుల నుండి స్వీకరించే పి.జి.ఆర్.ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించడమే కాకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా డివిజన్, మండల స్థాయిలోని అధికారులు సైతం అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి ,ఈ సందర్భంగా సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రీ శ్రావణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. సదరు అర్జీల పరిష్కారంపై ఐ వి ఆర్ ఎస్ సిస్టం ద్వారా ప్రజల నుండి అభిప్రాయాన్ని కూడా ప్రభుత్వం తెలుసుకుంటోందన్నారు. కావున అర్జీలను సంతృప్త స్థాయిలో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించిన రసీదులను అర్జీదారులకు అందివ్వడమే కాకుండా,వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో పేర్కొన్న సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఒకవేళ వారు పేర్కొన్న అంశాలకు సంబంధించి ఏవైనా పరిష్కరించేందుకు వీలుకానప్పుడు అందుకు సహేతుకమైన కారణాలను కూడా ప్రజలకు తెలియచెప్పాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్లా నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, బుక్కరాయసముద్రం తహసిల్దారు, ఎంపీడీవో ,ఆయా శాఖల జిల్లా మరియు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూసనతన ధర్మం నేర్పడం చిన్నప్పుడే అవసరం......

విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్ .



కర్నూలు సిటీ : విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా,శ్రీ అభయాంజనేయ స్వామి ప్రఖండలోని హరిశ్చంద్ర శరీన్ నగర్, శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో గత ఆరు రోజులుగా" విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం " ఆధ్వర్యంలో జరుగుతున్న " బాబాలికల వేసవి శిక్షణా శిబిరం " ముగింపు సభకు ముఖ్య అతిథి గా విచ్చేసినన విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్ మాట్లాడుతూ.... మొక్కై వంగనిది మానై వంగదన్న నానుడిని అనుసరించి చిన్నప్పుడే సనాతన హైందవ ధర్మం లోని సంస్కృతి, సంప్రదాయం, దేశభక్తి, దైవభక్తి, సామాజిక సమరసత వంటి సుగుణాలను అలవాటు చేయడానికి చిన్నప్పుడే బీజం పడాలని, తద్వారా రేపు పిల్లలంతా పెద్దవారై, దేశం కోసం ధర్మం కోసం పనిచేసేలా వారిని సంఘటితం చేయడానికి ఇటువంటి బాలబాలికల వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. అంతకు ముందు ఉదయం 11:00 గం.లకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పిల్లలు జైశ్రీరామ్...జై జై శ్రీరామ్ అంటూ శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయం ఇరువైపులా ఉన్న వీధులగుండా వారే తయారు చేసుకున్న చిన్న పల్లకీలో భగవాన్ "రామ్ లల్లా " చిన్న విగ్రహాన్ని ఊరేగించారు. 11:30 విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు గారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన బాలబాలికల వేసవి శిక్షణా శిబిర సభలో మాట్లాడుతూ జిల్లా మాతృశక్తి కన్వీనర్ శ్రీమతి పావని అక్కయ్య గత 17 సం.లుగా ఇక్కడ ఉన్న పిల్లలకు ప్రతి ఆదివారం ఉ 9:30 గం లో నుండీ 11:00 గం.ల వరకు విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పేరుతో పిల్లలకు హిందూ దేవీ,దేవతల శ్లోకాలు,నిత్య సాధన శ్లోకాలు,సుభాషితాలు,తెలుగు పద్యాలు, నీతి కథలు,దేశభక్తి గీతాల వంటివి నేర్పిస్తూ వీశేషంగా గత నెల 29/4/25 వతెదీ



నుండి నిన్నటి 4/05/25 వరకు ప్రతి రోజు పిల్లకు శిక్షణను ఇచ్చి వారిచే ఈ రోజు ప్రదర్శన చేయించడం చాలా ఆనందం దాయకమని అన్నారు, శ్రీ విశ్వ హిందూ పరిషత్ (వెంకటరమణ కాలని పరిధి) వేంకటేశ్వర స్వామి ప్రఖంధ కార్యదర్శి కరణం సుధాకర్ మాట్లాడుతూ ఇంత మంది పిల్లలు చక్కగా శ్లోకాలు,పాటలు,పద్యాలు పాడుతుంటే తనకు తాన చిన్నతనం గుర్తుకు వస్తున్నదని, తాము 1 వ పట్టణ పోలీసుస్టేషన్ దగ్గర మెయిన్ బజార్ లో ఉన్న రామాలయం లో మాళిగి నారాయణా చార్యులు,మాళిగి వ్యాసరాజ్ ఆధ్వర్యంలో బాల సంస్కార కేంద్రంలో శిక్షణ పొందామని, అప్పుడు నేర్చుకున్నవి ఇప్పటికీ మర్చిపోలేదని చిన్నప్పుడు నేర్చుకున్నందుకే తమకు అవన్నీ ఇంకా గుర్తున్నాయని చెప్పి తెలియజేశారు. అనంతరం పిల్లలందరికీ విచ్చేసిన అతిథుల చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి కన్వీనర్ మాలికి పావని నిర్వహించారు, ప్రసాద వితరణ తో కార్యక్రమం సమాప్తమైంది. ఈ కార్యక్రమంలో శ్రవణ్,సహస్ర,60 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## ఉల్చాల గ్రామ తాగునీటి సమస్య పరిష్కరించండి




:కర్నూలు : కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు. ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో జరిగిన ప్రజా పరిష్కార వేదికలో డివైఎఫ్ఐ నాయకులు హరికిషన్ రెడ్డి అంజి విశ్వనాయుడు తో కలిసి కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. రాఘవేంద్ర మాట్లాడుతూ ఉల్చాల గ్రామం పదివేల జనాభా కలిగిన గ్రామం అని అన్నారు. కర్నూలు జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉందని అన్నారు. ఉల్చాల గ్రామ ప్రజలు మంచినీళ్లు లేక వారం రోజులు 10 రోజులకు ఒకసారి మంచినీళ్లు తాగుతున్న పరిస్థితి ఉందని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్తే ఆ గ్రామానికి మంచినీళ్లు రావడం కోసం పైపులైన్ లేదని మీ గ్రామం నుండి వెల్దుర్తి గ్రామానికి తీసుకు వెళ్తున్న మంచినీటిని మీ గ్రామం కోసం రోజు మరిచి రోజు ఉపయోగించుకుంటున్నారని, ఆ కారణం చేత నీళ్లు అందించలేక పోతున్నామని తెలియజేస్తున్నారని అన్నారు. ఉల్చాల గ్రామం పక్కన ఏడు కిలోమీటర్లు దూరంలో ఉన్న బావపురం నుండి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెల్దుర్తికి నీళ్లు అందిస్తున్న అధికారులు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉల్చాల గ్రామానికి ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే పదివేల జనాభా కలిగిన ఉల్చాల గ్రామానికి ప్రత్యేక పైప్లైన్ వేయాలని,తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంచినీళ్ల



స్టోరేజ్ కోసం ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి మాట్లాడారు. అధికారులు గ్రామానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. అనంతరం డివైఎఫ్ఐ నాయకులు తో మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఈ అమల ఏఈ రంగస్వామి వారితో పాటు గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి ఇంజనీరింగ్ అసిస్టెంట్ మద్దిలేటి గ్రామ వాటర్ లైన్మెన్లు బజారి ఎలిసా ఉన్నారు

## ఇకపై అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ భారత్‌లోనే..!



అమెరికా, చైనా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం మరింత ముదురుతోంది. ఈ నేపథ్యంలో ఈ టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీకి సంబంధించిన పూర్తి అసెంబ్లీని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. వచ్చే ఏడాది సాధ్యమైనంత తొందరగానే అమెరికా ఫోన్‌లకు సంబంధించిన యాపిల్ ఐఫోన్ అసెంబ్లీ భారత్‌కు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని పలు ఆంగ్ల మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం తయారు చేసే ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14 శాతం కాగా, దాదాపు 80 శాతం ఐఫోన్‌లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకుంటే 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా చైనా, భారత్‌లలో తయారయ్యే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా మార్కెట్‌లో భారీ వ్యత్యాసం ఉండనుంది. చైనాతో పోలిస్తే భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరలు తక్కువగా ఉండనున్నాయి. ఈ క్రమంలోనే ఐఫోన్‌ల తయారీని భారత్‌కు మార్చాలని యాపిల్ కంపెనీ యోచిస్తోంది. అదే జరిగితే అమెరికా మార్కెట్‌లో ఇక నుంచి 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కనిపించనున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. దాంతో చైనా కాకుండా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దాంతో యాపిల్ కంపెనీ మన దేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ కంపెనీ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.



## సూచీల వరుస ర్యాలీకి బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతోపాటు కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు సూచీలను నష్టాల్లోకి నెట్టింది. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం, ఆసియా-యూరప్ ఈక్విటీలు ఒడిదుడుకులకు లోనుకావడం మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి. ఫలితంగా ఏడు రోజులుగా భారీగా పుంజుకున్న సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 315.06 పాయింట్లు కోల్పోయి 79,801.43 వద్ద ముగిసింది. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 82.25 పాయింట్లు కోల్పోయి 24,246.70 వద్ద స్థిరపడింది. గడిచిన ఏడు రోజుల్లో సెన్సెక్స్ 6,269.34 పాయింట్లు లేదా 8.48 శాతం, నిఫ్టీ 1,929.8 పాయింట్లు లేదా 8.61 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌లు వేశాయని జియోజిట్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

**నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 4 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది.**


**దీంతోపాటు భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐటీసీ, కొటక్ బ్యాంక్, మారుతి, ఎస్బీఐ షేర్లు నష్టపోయాయి.**

**కానీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే, ఎల్అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి.**

**రంగాలవారీగా చూస్తే రియల్టీ అత్యధికంగా 1.39 శాతం నష్టపోగా, ఎఫ్ఎంసీజీ, టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, కన్స్యూమర్, ఐటీ, పవర్ రంగ సూచీలు నష్టపోయాయి.**

## లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై టీసీఎస్..

రూ.10 లక్షలు కంటే విలువైన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు,
స్పోర్ట్స్‌వేర్ తదితర వస్తూత్పత్తుల కొనుగోళ్లపై వర్తింపు
స్పష్టం చేసిన ఆదాయ పన్ను శాఖ




రూ.10 లక్షలు, ఆపై విలువ కలిగిన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు, పాదరక్షలు, స్పోర్ట్స్‌వేర్ తదితర లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై ఇక నుంచి 1 శాతం ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) వర్తిస్తుందని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఓ నోటిఫికేషన్‌ను ఐటీ శాఖ విడుదల చేసింది. ప్రస్తుతం రూ.10 లక్షలు, ఆపై విలువైన మోటర్ వాహనాలపై 1 శాతం టీసీఎస్ పడుతున్నది. ఈ ఏడాది జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. గత ఏడాది జూలైలో ప్రకటించిన బడ్జెట్‌లో భాగంగా వచ్చిన ఆర్థిక చట్టం-2024 ద్వారానే దీన్ని పరిచయం చేశారు. ఈ క్రమంలో ఇకపై మరికొన్ని ఖరీదైన ఐటెమ్స్‌పైనా సదరు టీసీఎస్ ఉంటుందంటున్నాయి ఐటీ శాఖ వర్గాలు.

### టీసీఎస్ అంటే?

ఏదైనా వస్తూత్పత్తిని అమ్మినప్పుడు దానికి సంబంధించిన చెల్లింపులు (బిల్ పేమెంట్) జరిగే సమయంలోనే కొనుగోలుదారుడి నుంచి అమ్మేవారు వసూలు చేసే ట్యాక్స్‌నే టీసీఎస్ అంటారు. అయితే కొన్నవారు ఈ పన్ను మొత్తాన్ని తమ ఐటీ రిటర్నులను దాఖలు చేసేటప్పుడు క్లెయిం చేసుకోవచ్చు. కాగా, అదనపు ఆదాయాన్ని ఆర్జించాలనే లక్ష్యంతో ఈ టీసీఎస్‌ను విధించట్లేదని, లగ్జరీ వస్తూత్పత్తులను కొనేటప్పుడు కొనుగోలుదారుడు సమర్పించే పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్)

## వచ్చే ఏడాది తులం బంగారం ధర రూ.1,53,000 అవుతుందా?



ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది.. అక్షయ తృతీయకు ముందే బంగారం ధర లక్ష రూపాయలను తాకింది. 2025 సంవత్సరంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. 2025 చివరి నాటికి బంగారం ఔన్సుకు %వి%4,000 కు చేరుకుంటుందని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని విశ్వసిస్తున్నారు. వచ్చే ఏడాది అంటే 2026 లో అది ఔన్సుకు %వి%5,000 సంఖ్యను కూడా దాటవచ్చు. అంటే ఈ సంవత్సరం బంగారం రూ.1,35,000కి చేరుకోవచ్చు. 2026 సంవత్సరంలో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,53,000 వరకు చేరవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 20న, ప్రపంచ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్సుకు 1.7% పెరిగి %వి%3,383.87కి చేరుకుంది. ఇది కొత్త రికార్డు. అమెరికా బంగారు ఫ్యూచర్స్ కూడా ఔన్సుకు 2% పెరిగి %వి%3,396.10కి చేరుకుంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం దాదాపు 29% రాబడిని ఇచ్చింది. గత అక్షయ తృతీయ నుండి ఇది 35% కంటే ఎక్కువ పెరిగింది.

### బంగారం ఎందుకు ఖరీదైనది అవుతోంది?

ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది. చాలా దేశాలు డాలర్‌ను సురక్షితమైన ఆస్తిగా పరిగణించడం లేదని, బదులుగా బంగారాన్ని దాచుకుంటున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా అమెరికాతో సంబంధాలు బలహీనంగా ఉన్న దేశాలని చెప్పారు. దీనితో పాటు ప్రపంచంలోని చాలా కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగుతుందని యార్దేని భావిస్తున్నారు. నేటి అస్థిర వాతావరణంలో పోర్ట్‌ఫోలియోలో బంగారం ఉండటం ముఖ్యం. ఇది స్టాక్, బాండ్ మార్కెట్ల అనిశ్చితి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. అయితే ఇటీవలి కాలంలో ధరలు బాగా పెరిగాయని, దీని వల్ల సమీప భవిష్యత్తులో స్వల్ప తగ్గుదల సంభవించవచ్చని, అయితే పెట్టుబడికి ఇది మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు ట్రంప్ జూలై 1 వరకు కొన్ని సుంకాలను వాయిదా వేసారని, మార్కెట్ త్వరలో శుభవార్త అందుకుంటుందని ఇది సంకేతం కావచ్చని ఆయన అన్నారు.

## ఇంట్లో ఎంత బంగారం, నగదు ఉంచుకోవచ్చు.. నిబంధనలు ఏమిటి..?



మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి.. ఆదాయపు పన్ను శాఖ ఒకరి ఇల్లు లేదా కార్యాలయంపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు మీరు చాలాసార్లు వినే ఉంటారు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు నగదు, నగలు స్వాధీనం చేసుకుంటారు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని కూడా అరెస్టు చేస్తారు. ఇది ప్రజల మనస్సులలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇంట్లో అదనపు నగదు లేదా ఆభరణాలను ఉంచుకోవడం చట్టబద్ధంగా నేరమా? దీన్ని మనం ఇంట్లో ఉంచుకోగలిగితే, మనం ఎంత ఉంచుకోగలం? దాని గురించి తెలుసుకుందాం.

### ఇంట్లో నగదు ఉంచడానికి నియమాలు:

మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. దీన్ని మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో పేర్కొనాలి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68 నుండి 69%దీ% వరకు మూలం లేని ఆదాయానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. మీరు నగదు మూలాన్ని వివరించలేకపోతే, దానిని మూలం లేని ఆదాయంగా పరిగణిస్తారు. దానిపై భారీ జరిమానా విధించవచ్చు. దీనిపై దాదాపు 78 శాతం పన్ను విధించే అవకాశం ఉంటుంది.

### ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు!

భారతదేశంలో ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచుకోవడానికి ఒక పరిమితిని నిర్ణయించారు. దీని ప్రకారం, ఇంట్లో పురుషులు, మహిళలకు ఈ పరిమితి భిన్నంగా ఉంటుంది. %జదీఙ% (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం.. మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఉంచుకుంటే మీరు దానికి రుజువును అందించాలి. బంగారం కొనుగోలుకు సంబంధించిన రసీదులు మొదలైనవి కూడా మీ వద్ద ఉండాలి.

### మహిళలు ఎంత బంగారం ఉంచుకోవచ్చు?

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు ఇంట్లో 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు బంగారం ఉంచుకునే పరిమితిని 250 గ్రాములుగా నిర్ణయించారు. అయితే పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది.

## శరీరంలో మంట తగ్గించాలంటే.. ఖరీదైన మందులకు బదులుగా ఈ మొక్కతో చెక్!





శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది అనేక అవయవాలను దెబ్బతీస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందు ఇస్తారు. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్కిటిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను తగ్గిస్తుంది. ఈ వాదన పతంజలి పరిశోధనలో వెల్లడైంది. శరీరంలో వాపు అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది గాయం, ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు ప్రతిస్పందనగా శరీరంలో సంభవిస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. దీనివల్ల గుండె జబ్బుల నుండి ఆర్థరైటిస్ వరకు ప్రమాదం ఉంది. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందులు ఇస్తారు. అయితే, వీటి వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్కిటిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను కూడా తగ్గిస్తుందని మీకు తెలుసా..? ఈ మొక్క దేశంలోని అనేక ప్రాంతాలలో సులభంగా కనిపిస్తుంది. ఇది వాపు వల్ల కలిగే ఎలాంటి వ్యాధిని కూడా నియంత్రించగలదు. ఈ సమాచారం పతంజలి మూలికా పరిశోధన విభాగం, పతంజలి పరిశోధన సంస్థ, హరిద్వార్ పరిశోధనలో వెల్లడైంది. పతంజలి పరిశోధన గవిన్ పబ్లిషర్స్ జర్నల్‌లో ప్రచురించడం జరిగింది. ఈ పరిశోధన ప్రధాన పరిశోధకుడు పతంజలికి చెందిన ఆచార్య బాలకృష్ణ. ఆర్కిటిజెనిన్ అనేది అనేక మొక్కలలో, ముఖ్యంగా బర్డాక్ (ఆర్కిటియం లాప్పా)లో కనిపించే సహజ లిగ్నిన్ సమ్మేళనం అని పరిశోధనలో తేలింది. దీంతో పాటు, ఇది సాసురియా ఇన్వోలుక్రటా వంటి మొక్కలలో కూడా కనిపిస్తుంది. ఆర్కిటిజెనిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించే, శరీరంలో కణాలు వేగంగా పెరగకుండా నిరోధించే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.

### శరీరానికి వాపు ఎలా ప్రమాదకరం?

శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది ఆర్థరైటిస్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, గుండె జబ్బులు, న్యూరో-డీజెనరేటివ్ డిజార్డర్లకు కారణమవుతుంది. ఆర్కిటిజెనిన్ శరీరంలో %చీఖీ-?దీ% ని నిరోధిస్తుందని, తద్వారా వాపు తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ఆర్కిటిజెనిన్ ప్రో-ఇన్ఫ్లమేటరీ సైటోకిన్‌లను కూడా తగ్గిస్తుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది అనేక రకాల ఎంజైమ్‌లను కూడా నియంత్రిస్తుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ తగ్గింపు కీళ్ల నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. న్యూరో-డీజెనరేటివ్ రుగ్మతల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రారంభ ఫలితం అని పతంజలి పరిశోధన చెబుతోంది. ప్రస్తుతం ఈ పరిశోధన ఎలుకలపై జరిగింది. అటువంటి పరిస్థితిలో, ఆర్కిటిజెనిన్ ప్రయోజనాలకు సంబంధించి పెద్ద ఎత్తున క్లినికల్ ట్రయల్స్ నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆర్కిటిజెనిన్ ఫార్మకోకైనటిక్స్ పై మరింత పరిశోధన అవసరం. దాని భద్రతా ప్రొఫైల్, మానవులపై దాని ప్రభావాల గురించి మరింత తెలుసుకోవాల్సి ఉంది.

## రూ.345తో 60 రోజుల వ్యాలిడిటీ.. ఉత్తమ రీఛార్జ్ ప్లాన్స్..!



మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు.. తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**చౌకైన 60 రోజుల ప్లాన్‌లు**

మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే రోజువారీ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**బీఎస్ఎన్ఎల్ రూ.345 ప్లాన్**

రూ.345 ప్లాన్‌లో మీరు పూర్తి 60 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ ప్రతిరోజూ 1%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూమీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.5.75.

**ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్:**

ఎయిర్‌టెల్ ఈ రూ.619 ప్లాన్ 60 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2.5%+దీ% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, 60 రోజుల చెల్లుబాటుతో ఉన్న ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత %ూమీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.649 ప్లాన్**

ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 56 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత %ూమీ%ల ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2%+దీ% డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

**బీఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్**

రూ.347 ప్లాన్ కూడా మీకు ఉత్తమ ఎంపిక. ఈ ప్లాన్‌లో మీకు 56 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీనితో పాటు మీరు ప్రతిరోజూ 2%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూమీ% ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

## ఏఐతో ఉద్యోగాల ఊచకోత?



కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (క్లుప్తంగా ఏఐ) ఇటీవలి కాలంలో జనోపయోగంలోకి వచ్చిన అత్యాధునిక సాంకేతికత. సాంఘిక మాధ్యమాల్లో వింత వింత ఫొటోలు, వీడియోల రూపంలో ఇది వినోదం కలిగిస్తున్నది. అయితే కృత్రిమ మేధ అనేది అంత సరదా సంగతేమీ కాదని, రాబోయే రోజుల్లో దీనివల్ల పెను ముప్పే ఎదురు కాబోతున్నదనే హెచ్చరికలు అంతకంతకూ తీవ్రతరమవుతున్నాయి. ముఖ్యంగా ఉపాధి నష్టాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యలు ఐటీ, దాని అనుబంధ రంగాల్లో ఆందోళనకు దారితీశాయి. ఏఐ సృష్టించబోయే సునామీలో కోట్లాది ఉద్యోగాలు గల్లంతైపోతాయనేది వారి జోస్యాల సారాంశం. గత వందేండ్లలో ఎన్నడూ చూడని ఉపాధి ఉత్పాతం చూడబోతున్నట్టు గేట్స్ ఓ బీభత్స భయానక దృశ్యాన్ని ఆవిష్కరించారు. వివిధ అంచనాల ప్రకారం ఏఐ దెబ్బతో 2030 నాటికి 40 కోట్ల నుంచి 80 కోట్ల దాకా ఉద్యోగాలు గల్లంతైపోతాయి. ఈ కోణంలో చూస్తే ఏఐ అనేది ఉద్యోగాలను అమాంతంగా మింగేసే విపత్కర అదృశ్యశక్తిగా కనిపిస్తుంది. ఐటీ పరిశ్రమలో, విశేషించి, ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయి. ఉద్యోగులు జాబ్స్ కోల్పోతున్నారు. కొత్త ఉద్యోగాలు ఏర్పడటం లేదు. అతి త్వరలో కోడింగ్ ఉద్యోగాల్లో చాలామేరకు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తున్నది. భారతదేశంలో ఆర్థిక వృద్ధికి చాలా కాలంగా మూలస్తంభంగా ఉన్న ఐటీ రంగం, లక్షలాది మందికి స్థిరమైన, అధికాదాయ ఉద్యోగాలను సమకూరుస్తున్నది. ఇకముందు ఈ పరిస్థితి ఉండకపోవచ్చు. అయితే, మానవ చరిత్రలో ఇలాంటి సంధి దశ పూర్తిగా కొత్త సంగతేమీ కాదు. పారిశ్రామిక విప్లవంతో చేతివృత్తులు కల్లోలం కావడం మొదలుకొని, కంప్యూటర్ యుగం ఆవిర్భావంతో కార్యాలయాల పనితీరు సమూలంగా మారిపోవడం దాకా ఎన్నో పెనుమార్పులు ఉపాధి రంగంలో చోటుచేసుకున్నాయి.అయితే, కాలానుగుణంగా వచ్చే మార్పులను, మరీ ముఖ్యంగా సాంకేతిక ఊర్ధ్వ గమనం వల్ల కలిగే ప్రకంపనలు మొదటగా ఆందోళన కలిగించినప్పటికీ, అవి సర్దుకున్న తర్వాత సకలజనులకూ మేలే జరుగుతుందనేది చరిత్ర అనుభవం. ఏఐతో వచ్చే మార్పు అనేది కేవలం ఉద్యోగాలు పోవడానికి సంబంధించినదే కాదు. విద్య, వైద్యం వంటి ఐటీయేతర రంగాల తీరుతెన్నులూ మారిపోతాయి. విజ్ఞానం విశ్వవ్యాప్తమై అందరికీ అందుబాటులోకి వస్తుందని వినిపిస్తున్నది. ఇది ఏఐ అనే నాణేనికి మరోవైపు చూపే సానుకూల పరిణామమే అవుతుందని భావించవచ్చు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) అంచనా ప్రకారం 2027 నాటికి 8.3 కోట్ల ఉద్యోగాలు ఏఐ వల్ల గల్లంతైపోతే, అదే ఏఐ విస్తరణ కారణంగా 6.9 కోట్ల ఉద్యోగాలు కల్పించబడుతాయి. అంటే నికర ఉపాధి నష్టం 1.4 కోట్ల ఉద్యోగాలు. ఇక ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ 2025 నివేదిక ప్రకారం 2030 నాటికి నికరంగా 7.8 కోట్ల ఉద్యోగాలు పెరుగుతాయి. ఇక్కడ ఒక్కటి గుర్తుంచుకోవాలి. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చినట్టుగా పాత నైపుణ్యాలకు కాలం చెల్లిపోయి, కొత్త నైపుణ్యాల అవసరం ఏర్పడుతుంది. ఎంత త్వరగా నూతన నైపుణ్యాలు సంతరించుకుంటే అంత మంచిదనే సూత్రాన్ని ఒంట పట్టించుకుంటే మేలు.

## బ్లడ్ క్యాన్సర్ ఎలా వస్తుంది..? లక్షణాలు ఏమిటి..? ఏమేం చికిత్సలు చేస్తారు..?



ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడి ఏటా ఎన్నో కోట్ల మంది చనిపోతున్నారు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తించలేకపోతున్నారు. దీంతో క్యాన్సర్ ముదిరి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే క్యాన్సర్‌లో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో బ్లడ్ క్యాన్సర్ కూడా ఒకటి. దీన్నే లుకేమియా, లింఫోమా, మైలోమా అని పలు రకాల పేర్లతో పిలుస్తారు. క్యాన్సర్లు ఏర్పడే భాగం, కణాలు వృద్ధి చెందే తీరును బట్టి బ్లడ్ క్యాన్సర్‌ను ఇలా విభజించారు. అయితే బ్లడ్ క్యాన్సర్ వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. జన్యు సంబంధ లోపాల వల్ల బ్లడ్ క్యాన్సర్ వస్తుంది. కొందరికి పుట్టుకతోనే జన్యు లోపాలు ఏర్పడుతుంటాయి. ఇవి బ్లడ్ క్యాన్సర్‌కు దారి తీస్తాయి. అలాగే కుటుంబంలో ఎవరికైనా ఈ తరహా క్యాన్సర్ ఉంటే వారి పిల్లలకు లేదా ముందు తరాల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### కారణాలు..

ఇక ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే క్యాన్సర్ ఎలా వస్తుంది.. అన్న కారణాలను మాత్రం ఇప్పటికీ పరిశోధకులు సరిగ్గా చెప్పలేకపోతున్నారు. కానీ క్యాన్సర్ వచ్చిందంటే మన శరీరం మనకు ముందస్తుగానే పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే.. ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోవడం క్యాన్సర్ ప్రధాన లక్షణాల్లో ఒకటి. ఎలాంటి డైట్ లేదా మెడిసిన్‌ను వాడకపోయినా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతుంటే దాన్ని క్యాన్సర్ లక్షణంగా అనుమానించాలి. అలాగే రాత్రి పూట నిద్ర సరిగ్గానే తగినన్ని గంటలపాటు పోయినా కూడా ఉదయం లేవగానే తీవ్రమైన అలసట, నీరసం ఉంటున్నా వాటిని కూడా క్యాన్సర్ లక్షణాలుగానే అనుమానించాలి.


### లక్షణాలు..

కొందరికి చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. నీరసం కూడా ఉంటుంది. ఇలా తరచూ జరుగుతుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. అలాగే క్యాన్సర్ ఉన్నవారిలో తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గడమే ఇందుకు కారణం. తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తూ అవి తగ్గకపోతుంటే దాన్ని కూడా క్యాన్సర్‌గా భావించాలి. అలాగే బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారిలో చాలా సులభంగా రక్త స్రావం అవుతుంది. తరచూ ముక్కు లేదా నోరు నుంచి రక్తం పడుతుంది. చిన్న గాయం అయినా కూడా రక్తస్రావం అధికంగా జరుగుతుంది. ఈ లక్షణాలు ఉంటే అది కచ్చితంగా బ్లడ్ క్యాన్సర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే క్యాన్సర్ ఉన్నవారికి రాత్రి పూట విపరీతంగా చెమటలు పడుతుంటాయి. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శరీరంలో ఆయా భాగాల్లో వాపులు, నొప్పులు వస్తుంటాయి. జ్వరం కూడా ఎక్కువగానే ఉంటుంది.

### జాగ్రత్త అవసరం..

ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. ఒక వేళ క్యాన్సర్ ఉన్నట్లు తేలితే ముందుగానే చికిత్స తీసుకుని ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స తీసుకోవడం, దాన్ని నయం చేసుకోవడం, మళ్లీ రాకుండా చూసుకోవడం చాలా సులభతరం అవుతుంది. దీంతో ప్రాణాపాయం రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్ కు గాను వైద్యులు వివిధ రకాల చికిత్సలను అందిస్తుంటారు. కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ థెరపీ, యాక్టివ్ మానిటరింగ్, సర్జరీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్లు క్యాన్సర్ తీవ్రతను బట్టి భిన్న రకాల చికిత్సలను అందిస్తారు. క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే మాత్రం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాలను కాపాడుకోవచ్చు.

## భారత్ వైఖరిని ఖండిస్తూ పాకిస్థాన్ సేనేట్‌లో తీర్మానం



పెహల్గామ్ దాడితో పాకిస్థాన్‌కు లింకున్నట్లు భారత్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ.. ఇవాళ పాకిస్థాన్ సేనేట్ లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కశ్మీర్‌లోని పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తమ దేశంపై ఆరోపణలు చేయడాన్ని భారత్ ఆపాలని నేషనల్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తీర్మానంలో పేర్కొన్నారు. డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్ ఆ తీర్మానం ప్రవేశపెట్టారు. పాకిస్థాన్ పూర్తి సామర్థ్యంతో ఉన్నదని, తమ నేలను కాపాడేకునేందుకు సిద్ధంగా ఉందని, జల ఉగ్రవాదమైనా, సైనిక కవ్వింపు అయినా.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు దార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీయడం పాకిస్థాన్ విలువలకు వ్యతిరేకమని సేనేట్ తన తీర్మానంలో పేర్కొన్నది. పెహల్గామ్ దాడితో పాకిస్థాన్‌ను లింక్ చేయడాన్ని కూడా ఆ దేశం తప్పుపట్టింది. సింధూ జలాలా ఒప్పందాన్ని సస్పెండ్ చేయడాన్ని కూడా సేనేట్ వ్యతిరేకించింది. చట్టవ్యతిరేకమైన, ఏకపక్ష నిర్ణయమని పేర్కొన్నది. పాకిస్థాన్ ప్రజలు శాంతికి కట్టుబడి ఉన్నారని, ఈ దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు, ప్రయోజనాలకు భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. పాకిస్థాన్‌తో పాటు విదేశీ గడ్డలపై భారత్ అనేక రకాల ఉగ్రవాదానికి పాల్పడిందని, దానికి ఆ దేశం బాధ్యత వహించాల్సి ఉంటుందని తీర్మానంలో డిమాండ్ చేశారు.

# తెలంగాణకై పురుడు పోసుకున్న ఉద్యమానికి రజతోత్సవాలు

బ్రదుకు కాలి, పనికిమాలి,
రేవంత్ రెడ్డి, శని దేవుడి రథచక్రపు
టిరుసులలో పడి నలిగిన దీనులార !
హీనులార ! కూడు లేని, గూడు లేని
పక్షులార ! భిక్షులార ! ఏడవకం డేడవకండి !
మీరక్తం, కలగి కలగి మీ నాడులు కదలి కదలి
మీ ప్రేవులు కనలి కనలి ఏడవకం డేడవకండి.
ఓ బాధాసర్పదష్టులార ! ఏడువకం డేడవకండి !
వస్తున్నా యొస్తున్నాయి౫౨ %కేసీఆర్ గారి జగన్నాథ, జగన్నాథ,
జగన్నాథ రథచక్రాల్ ! జన్నాథుని రథచక్రాల్ !



తెలంగాణకై పురుడు పోసుకున్న ఉద్యమానికి రజతోత్సవాల ను ఈ నెల 27న వరంగల్‌లో జరుపుకునే శుభ వేళలో అశేష జన సందోహానికి ఊపిరినిచ్చే కేసీఆర్ గారి జగన్నాథ రథచక్రాలు కదం తొక్కనున్నాయి. నమ్మి భంగపడ్డ తెలంగాణ సమాజానికి కాలంతో పాటు మంచి రోజులు రానున్నాయని రజతోత్సవాలు శ్రీకారం చుడుతాయని సమస్త తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తుంది. ఆగస్టు 15, 1947 భారతీయులకు ఎంతో పవిత్రమైన రోజు, కొన్ని శతాబ్దాల పాటు బానిస సంకెళ్ల చప్పుల మధ్య పగిలిన గుండెలను చూసిన రోజుల నుంచి స్వేచ్ఛా వాయువులను పీల్చుకునే మొదటిరోజుగా అందరికీ గుర్తుంటుంది. తరాలు మారిన స్వాతంత్ర్యం లభించిన రోజు విదేశీ పాలనలో గత చీకటి రోజులను తలుచుకుంటున్నాం. దేశ స్వతంత్రం కోసం ఎన్నో పోరాటాలు నడిచాయి. ఎంతోమంది దేశ నాయకులు చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. ఇది చరిత్ర, స్వాతంత్ర పోరాటాన్ని కొంతమంది వక్రీకరించిన అంతిమంగా ఏదో ఒకరోజు నిజం నిర్భయంగా బయటకు వస్తుంది. జూన్ 02, 2014 కేసీఆర్ చెప్పినట్లు ఆరు శతాబ్దాల పాటు ఛిద్రమైన తెలంగాణ మళ్ళీ పురుడు పోసుకుంది. కానీ తెలంగాణ స్వరాష్ట్రం కంటే ముందు ఉన్న దుస్థితి గురించి ముందు తరాలకు చెప్పకుంటే చారిత్రక తప్పిదం అవుతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన బానిస సంకెళ్లు తెగిని ప్రాంతం తెలంగాణది. పాలన మారినా అర్థ శతాబ్దిపైగా రక్తపుటేరులతో, ఆకలి మంటలతో దినదిన గండంగా చావు బ్రతుకుల మధ్యన జీవన పోరాటం సాగించిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ చరిత్ర భారత స్వతంత్ర పోరాటానికి ఏమాత్రం తీసిపోనిది. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో నాయకులు చివరి శ్వాస వరకు పోరాటం చేశారు. కానీ తెలంగాణ పోరాట చరిత్రలో ఆదిలో ప్రారంభమైన పోరాటం అనేక కుట్రలతో మధ్యలో ముగిసిపోయిన ఘట్టాలు అనేకంగా ఉన్నాయి. తెలంగాణ భౌతిక స్థితితోపాటు పోరాట చరిత్రను గమనిస్తే ఏడు తరాల నవల గుర్తుకొస్తుంది. రాజకీయ క్రీడలో ఆగమైపోతున్న తెలంగాణను విముక్తి చేసిన ఉద్దండుడు కేసీఆర్ తెలంగాణ చరిత్రను గమనిస్తే కేసీఆర్ గారికి కు ముందు కేసీఆర్ గారి తర్వాత అని చరిత్ర పాఠాలుగా చెప్పవచ్చు. తెలంగాణ చరిత్రలో అభివృద్ధి కంటే తెలంగాణ ప్రజానీకానికి అన్యాయం చేసిన చరిత్రనే అధికంగా ఉంటుంది. ఆది నుంచి తెలంగాణపై కుట్రల కొనసాగింపు సాగుతూనే ఉంది. ఆ కుట్రల ఫలితమే నేడు ఎస్ఎల్‌బీసీలో జరిగిన ప్రమాదం సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఇది ప్రమాదం కాదు, ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణకు స్లో పాయిజన్ ఇచ్చి హత్య చేయడం లాంటిది. ఇది ముమ్మాటికి పాపం తెలంగాణ వ్యతిరేకులతో పాటు తెలంగాణలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే చిత్తశుద్ధి లేని నాయకులదే అవుతుంది.. ఎస్ఎల్‌బీసీ గురించి కేసీఆర్ గారు గతంలోనే చెప్పాడు ఇప్పుడు అక్షర సత్యం అయింది. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వనరులు ఉన్నా కుట్రలకు బలి అయినా తెలంగాణను నిద్రలేపిన నాయకుడు కేసీఆర్ గారు ఒకరకంగా చెప్పాలంటే చీకటిలో మగ్గుతున్న తెలంగాణకు టార్చి బేరర్‌గా మారి వెలుగులు నింపాడని చెప్పవచ్చు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉంది అంటే అది కేసీఆర్ గారి పుణ్యమే. ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యత కలిగిన బాహుబలి, మెగా బాహుబలి మోటార్లను తెప్పించి పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తుంపర సేద్యం తప్ప మరే ఏ అవకాశం లేదని వరి మాగాణి వేయొద్దని కుట్రలో భాగంగా తెలంగాణ రైతులను కూడా కూలీలుగా మార్చిన నాయకుల వారి కళ్ళముందే గోదావరి, కృష్ణ, తుంగభద్ర జలాలను బీడు పొలాలలో పరుగులు పెట్టించి వ్యవసాయాన్ని పండుగగా చేశాడు. ఈ రోజు తెలంగాణలో ఆయిల్ ఫామ్ మామిడి తోటలతో పాటు దక్షిణాది రాష్ట్రాలలోనే అత్యధిక వరి ధాన్యం పండించిన రాష్ట్రంగా రికార్డులోకి ఎక్కిందంటే తెలంగాణపై కేసీఆర్ గారి చిత్తశుద్ధి అద్దం పడుతుంది. చీకటిలో ఉన్న తెలంగాణ పల్లెలకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే విద్యుత్ వెలుగులో వచ్చాయంటే కేసీఆర్ గారికి తెలంగాణ పట్ల ఉన్న అంకుడిత దీక్ష అర్థం చేసుకోవచ్చు. పదేళ్ల తెలంగాణ మునుపటి స్థితికి వచ్చిన తరుణంలో జరుగుతున్న పార్టీ రజతోత్సవాల సందర్భంగా కేసీఆర్ గారు తెలంగాణ గోసను వివరించడంతో కన్నీళ్లు ఆగలేదు. అవును తెలంగాణ స్వరాష్ట్రం కోసం సర్వస్వమును కోల్పోయిన త్యాగధనుల జీవితాలను వెల కడుతున్న నేటి తరాణంలో జరుగుతున్న రజతోత్సవాలు ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణకు ఎలా అంకితమై పని చేయాలో కేసీఆర్ గారు చేసిన దిశా నిర్దేశం తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా మారుతుంది. పది వసంతాల తెలంగాణ రాష్ట్రంలో అన్నపూర్ణ దేవి ధాన్యం రాశులతో కలకలలాడింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ పది ఏళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించింది. తెలంగాణ ఉద్యమ కాలంలో అమెరికా గడ్డపై నుంచి కేసీఆర్ గారి స్ఫూర్తితో ఉద్యమాలు నడిపించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యమైనందుకు నేడు గర్వపడుతున్నాను.

### ఎట్లా ఉండే తెలంగాణ ..?

తెలంగాణ ఆది నుంచి దోపిడికి గురైంది. దేశంలోనే అత్యంత దోపిడికి గురైన ప్రాంతాలలో తెలంగాణ ఒకటిగా ఉండేది. కట్టు బానిసలుగా బ్రతికిన తెలంగాణలో పరాయి పాలన నుంచి విముక్తి లభించిన స్వదేశీ స్వార్థపరుల పాలన నుంచి విముక్తికి నోచుకోలేక గోసకు గురైంది. కూత వేటు దూరంలో నీళ్లు ఉన్న గొంతు తడవని రోజులను తరాల నుంచి చూసి గోస అనుభవించాం. వరి బువ్వ నోచుకోని తెలంగాణలో పరాయి గడ్డలపై వలస కూలీలుగా వెళ్లి బాధాకరమైన బ్రతుకులను కొనసాగిస్తున్న తెలంగాణ ప్రజల విముక్తి కోసం చిన్ననాటి నుంచి ఆరాటం చెందేవాడిని, నేను పుట్టి పెరిగిన ప్రాంతం కృష్ణమ్మ ఒడిలోనే ఉండేది కానీ మా గొంతులు తడిపేందుకు కానీ నెర్రలు చాచిన నేలకు నీళ్లు అందేవి కావు. భూమి శిస్తు చెల్లించలేక అనేకమంది రైతులు భూములను వదులుకున్నారు. కేసీఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సాధనకు లక్ష్యం ఏర్పడింది. గతమంతా విషాదంగా ఉన్న ఉద్యమాన్ని అవహేళన చేసిన, తెలంగాణ రాదు, తెలంగాణ లేదు, అన్న వారి ముందు తెలంగాణ ఘోసను ప్రపంచము ముందు పెట్టి తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరం ఉందో యావత్ దేశాన్ని మాత్రమే కాదు, సమైక్య ఆంధ్ర అని నినదించిన వారి చేతనే తెలంగాణకు అన్యాయం జరిగిందని ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో మార్గం లేదని చెప్పించిన కార్యసాధకుడు కేసీఆర్ గారు. కేసీఆర్ గారు లేకుంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావించేదే కాదు అని గంట పదంగా చెబుతున్నాను. తెలంగాణకు కేసీఆర్ టార్చి బేరర్‌గా ఉన్నాడు. సంవత్సరన్నర కాలంలోనే మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజల బాధలను చూసి చలించి నా తెలంగాణ ప్రజలు ఆగమైపోతున్నారని బాధతో తెలంగాణ విచ్చిన్నకర శక్తుల నుంచి ఎలా కాపాడుకోవాలో పార్టీ శ్రేణులకు సంసిద్ధం చేశారు.


### తెలంగాణ ఊపిరి బీఆర్ఎస్

తెలంగాణ ఊపిరి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర లక్ష్యసాధనలో రాజకీయ పార్టీ ఏర్పాటులో ఎన్నో సమస్యలను ఎన్నో బెదిరింపులు వచ్చిన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పార్టీ నీ తెలంగాణ ప్రజలు కాపాడుకున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రక్తంలో నుంచి బీఆర్ఎస్ పార్టీని వేరు చేయలేరు. ఏప్రిల్ 27, 2001న పార్టీ ప్రారంభంతోనే తెలంగాణ తల్లి బానిస సంకెళ్ల నుంచి ఊపిరి పీల్చుకుంది. 14 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో పార్టీ అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు చేసింది. తెలంగాణ ఉద్యమ చైతన్యమును పల్లె పల్లెకు తీసుకొని వెళ్ళింది. కూతవేటు దూరంలో నీళు ్లు ఉన్నా మా గొంతులను మా భూములను ఎందుకు తడపడం లేదని గర్జించింది. మా రక్త మాంసాలతో పంచభక్ష పరమాన్నాలు తింటూ మాకు కొలువులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసింది. ఆఖరికి కేసీఆర్ గారు చావు నోట్లో తలపెట్టడంతో రాష్ట్ర ఒక్కసారిగా అట్టుడికి పోయింది. చేసేది ఏమీ లేక పోతూ పోతూ ముళ్ళకంచెలు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా కేసీఆర్ నాయకత్వంలో అవంతరాలను, ఒడిదుడుకులను దాటి ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. సకల వర్గాల ప్రజలు సుభిక్షంగా కృష్ణమ్మ గోదావరి జల సవ్వడితో పాడిపంటలతో కొలువుల జాతరలతో విశ్వనగరం అక్కున చేర్చుకున్న వేళా మళ్లీ మొదటికి మోసం వచ్చింది. శతాబ్దాల నుంచి తెలంగాణ అన్యాయం జరిగినది. దశాబ్దాల పాటు సమైక్య పాలకుల కుట్రలతో వెనకబడిన తెలంగాణ కెసిఆర్ గారి 10 వసంతాల పాలనలో చీకటి నుంచి వెలుగుల వైపు పరుగులు పెడితే మాయమాటలు నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజానీకాన్ని మళ్లీ కొత్త రూపాలలో తెలంగాణను బానిస సంకెళ్లతో కట్టేసివేసేందుకు కుట్ర దారులు కొత్త దారులు వెతుకుతున్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజలు కాంగ్రెసును నమ్మి మోసపోయామని గమనించి కేసీఆర్ గారు ఉన్నాడని ధైర్యంగా మంచి రోజుల కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణపై రాక్షస దండు రాజ్యమేలుతున్న తరుణంలో పార్టీ రజతోత్సవాలు కేసీఆర్ గారి నాయకత్వంలో జరగనున్నాయి. కేసీఆర్ గారి మార్గదర్శకంలో కేసీఆర్ గారి స్ఫూర్తితో దొంగల బారిన పడిన తెలంగాణను రక్షించేందుకు ప్రతి యువకుడు సైనికుడై కదన రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. కేసీఆర్ గారి కంఠంలో ప్రాణం ఉండంగా తెలంగాణకు అన్యాయం జరగనివ్వడు.. కేసీఆర్ గారి సముద్రంలో ఇసుక రేణువై తెలంగాణ పూర్వ వైభవానికి కారణభూతుడు నైతాను.. జై తెలంగాణ.. జై కేసీఆర్..

# తెలంగాణ గిరిజన ప్రజలకు కేసీఆర్



తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల మరణాలను చూసి డబ్ల్యూహెచ్‌వో నాడు హెల్త్ ఎమర్జెన్సీ (విపత్తు ప్రాంతాలు)గా ప్రకటించింది. నక్సలైట్ల పేరుతో అమాయక గిరిజనులను ఎన్‌కౌంటర్లు చేయడం, దేశంలోనే ఆడ శిశువుల విక్రయానికి కేంద్రంగా మారిన దేవరకొండ లంబాడి గిరిజన తండాలు కరువు కాటకాలు, ఆకలి చావులతో అల్లాడిన పరిస్థితులు. బతుకుదెరువు కోసం మహా నగరాల్లో నడి రోడ్లపై అడవి బిడ్డలు అవస్థలు పడ్డారు. ఇవీ ఉమ్మడి ఏపీలో తెలంగాణ గిరిజనుల దుస్థితి. తెలంగాణ గిరిజనుల దుస్థితిని చూసి ఆనాడు యునెస్కో, డబ్ల్యూహెచ్‌వో వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన చెందాయి. రోడ్డు సదుపాయాలు, వైద్య సదుపాయాలు లేక ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో నివసిస్తున్న ఆదివాసీలు ఏటా కొన్ని వేల మంది విషజ్వరాల బారినపడి చనిపోయారు. ఏజెన్సీ ప్రాంతాల గిరిజనుల ఆర్తనాదాలను చూసి యావత్ ప్రపంచమే నివ్వెరపోయింది. గిరిజన సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో 1980 నుంచి 2013 వరకు తెలంగాణ వ్యాప్తంగా అనేక గిరిజన సంఘాలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఏపీ ప్రభుత్వాలపై పోరాటం చేశాయి. అయినా పాలకులు ఏనాడూ కనికరించలేదు. ఇంతటి దుర్భర జీవితాన్ని గడిపిన తెలంగాణ గిరిజన ప్రజలకు కేసీఆర్ వంటి మహా నాయకుడు గులాబీ జెండా పట్టుకొని ప్రకృతి వరప్రసాదంగా ముందుకువచ్చాడు. స్వరాష్ట్రంలో తమ అభివృద్ధికి బాటలు వేస్తాడని నాడు గిరిజన ప్రజలు కూడా ఊహించలేదు. సమస్యల వలయంలో చిక్కుకొని, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణ గిరిజనులకు గులాబీ జెండా ఆవిర్భావం కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ సాధన సంకల్పంతో తన ఉద్యమ జీవితాన్ని మొదలుపెట్టిన నాటి నుంచే గిరిజనుల అభివృద్ధి తో సాధించబోయే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముడిపడి ఉన్నదని కేసీఆర్ భావించారు. 2002, ఏప్రిల్ నెలలో తెలంగాణ ప్రాంతంలోని ములుగు మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని 'భాగ్య తండా'లో పర్యటించి రాత్రి బస చేశారు. భానోత్ భీమా నాయక్ తన కూతురి పెళ్లి కోసం దాచుకున్న సొమ్ము కాలి బూడిదకావడంతో కేసీఆర్ చలించిపోయారు. దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బానోతు భీమా నాయక్‌కు ఆర్థిక సహాయం చేశారు. ఇటువంటి పరిస్థితి తెలంగాణలో ఏ బిడ్డకు రాకూడదనే సంకల్పంతో నాడే 'కల్యాణలక్ష్మి' పథకాన్ని రూపొందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ఆ పథకం అమలులోకి వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ 3,146 తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి గిరిజనుల అభివృద్ధి పునాది అని భావించిన కేసీఆర్ 2022 అక్టోబర్ 1వ తేదీ నాడు జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణ గిరిజనులకు రిజర్వేషన్ 10 శాతానికి పెంచి ఇస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఏపీలో ఏండ్ల తరబడి పరిష్కారం కానీ పోడు భూముల సమస్యను కేసీఆర్ పరిష్కరించారు. అడవి ప్రాంతాల్లో నివసిస్తూ పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను రైతులుగా గుర్తించి, ఆ భూములకు పట్టాలు పంపిణీ చేశారు. లక్షా యాభై వేల మంది గిరిజన రైతులకు 4 లక్షల పై చిలుకు ఎకరాల పోడు భూములకు పట్టాలను ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు. అంతేకాదు, రైతుబంధు పథకాన్ని కూడా వర్తింపజేశారు. అంతేకాదు, కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం 'గిరి పోషణ' పథకాన్ని ప్రారంభించారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి 2016లో 'ట్రైకార్' కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఏజెన్సీ గిరిజనులకు ఉద్యోగ కల్పనకై గిరిజన అటవీ ఉత్పత్తుల కొనుగోలుకై జీసీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు, గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 92 గురుకుల పాఠశాలలు, 22 గిరిజన డిగ్రీ కళాశాలలు, దేశంలోనే తొలి గిరిజన లా కళాశాల ఏర్పాటు చేశారు. గిరిజన నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి సీఎంఎస్‌టీ పథకాన్ని ప్రవేశాపెట్టారు. విదేశీ విద్యను అభ్యసించే గిరిజన విద్యార్థుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని ప్రారంభించారు. ఇలా గిరిజనుల కోసం కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు పురుడుపోసుకున్నాయి. గులాబీ జెండా ఆవిర్భావం నుంచే తెలంగాణ గిరిజన సంక్షేమానికి బీజం పడింది. తెలంగాణ గిరిజనులకు గులాబీ జెండా శ్రీరామరక్షగా, కొండంత అండగా నిలిచింది. రజతోత్సవం పూర్తి చేసుకుంటున్న గులాబీ జెండాకు తెలంగాణ గిరిజన జాతి పక్షాన జేజేలు



# బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే.. స్నానం చేయలేకపోయానంటూ రష్మీ గౌతమ్ ఆవేదన

బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్ ఆనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. నటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె జబర్ధస్త్ షోతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్ ఇటీవల తాను అనారోగ్యానికి గురైనట్టు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్మీకి ఓ సర్జరీ జరిగింది. భుజం నొప్పి తీవ్రంగా ఉండటంతో రష్మీ సర్జరీ చేయించుకుంది. అది జరిగిన రెండు నెలలకే రష్మీ మరో సర్జరీ చేయించుకుంది. గర్భాశయంలోని ఫైబ్రాయిడ్లు ఉండడంతో సర్జరీ చేసి వాటిని విజయవంతంగా తీసేశారు అని రష్మీ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. నా హిమోగ్లోబిన్ లెవల్ ఐదు రోజుల్లో 9కి పడిపోయింది. ఈ ఏడాది జనవరి నుంచి నాకు బ్లీడింగ్ ఎక్కువ కావడం, దానికి తోడు భుజం నొప్పి కూడా తోడైంది. మార్చి 29 నుంచి అయితే నా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కమిట్‌మెంట్లన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసుకొని ఏప్రిల్ 18న ఆపరేషన్ చేయించేసుకున్నాఅని చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్‌గా బాలి ట్రిప్‌కి వెళ్లినట్టు తెలియజేసింది. సర్జరీ చేయించుకున్న రష్మీ అలా ఎలా వెళ్లింది అని అందరు అనుకున్నారు. కాని తాను తాజాగా ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 24న బాలి వెకేషన్ కు వెళ్లింది రష్మి. బాలి ట్రిప్ ప్లాన్ రెండు




నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు కూడా ఉండడంతో అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. వెకేషన్ కు వెళ్లినా కూడా నడవలేకపోయిదట. వీల్ ఛైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు. కనీసం చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయాను అంటూ రష్మీ పేర్కొంది. ఈ ట్రిప్ ఏమో కాని అమ్మ నన్ను జీవితాంతం దెప్పిపొడవడం గ్యారెంటీ అని పేర్కొంది.

# ఆరో తరగతిలో ఉన్నా.. బస్సులో ప్రైవేట్ పార్ట్స్‌పై..!'




బాలీవుడ్ భామ, బుల్లితెర నటి గౌతమి కపూర్ బీ టౌన్‌లో పరిచయం చేయాల్సిన పనిలేదు. సీరియల్స్‌తో పాటు పలు సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించింది. గౌతమి చివరిసారిగా కొరియన్ డ్రామా రీమేక్ అయినా గ్యారహ్.. గ్యారహ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో కనిపించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలతో బిజీగా ఉన్న గౌతమి తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్నతనంలో ఎదురైన ఓ షాకింగ్ అనుభవాన్ని పంచుకుంది. ముంబయిలో పాఠశాల ఇంటికి వస్తుండగా ఓ అపరిచిత వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపింది. తాను ఆరో తరగతిలో ఉండగా ఈ సంఘటన జరిగిందని గుర్తు చేసుకుంది. ఓ వ్యక్తి ఏకంగా తన ప్యాంట్ లోపలికి చేయి పెట్టాడని ఆ భయానక అనుభవాన్ని పంచుకుంది. అప్పుడు నా వయసు 12 ఏళ్లు కావడంతో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టిందని తెలిపింది. ఆ తర్వాత భయంతో వెంటనే బస్సుదిగి వెళ్లిపోయానని గౌతమి కపూర్ ఆ చేదు సంఘటనను వివరించింది. ఆ వ్యక్తి నన్ను అనుసరిస్తున్నాడా అని నేను ఆలోచిస్తూనే ఉన్నానని వెల్లడించింది. ఈ విషయాన్ని అమ్మతో చెప్పడానికి భయపడ్డానని గౌతమి చెప్పింది. ఈ సంఘటన జరిగినప్పుడు తాను తన స్కూల్ యూనిఫాంలోనే ఉన్నానని గౌతమి పంచుకుంది. ఇంటికి వచ్చి నా తల్లికి జరిగిందంతా వివరించానని తెలిపింది. వెంటనే 'నీకు పిచ్చి పట్టిందా? నువ్వు వెనక్కి తిరిగి ఆ వ్యక్తిని చెంపదెబ్బ కొట్టి కాలర్ పట్టుకుని ఉండాల్సిందని.. ఎప్పుడూ భయపడవద్దని అమ్మ నాకు ధైర్యం చెప్పిందని తెలిపింది. ఎవరైనా అలా చేస్తే.. వారి చేతిని గట్టిగా పట్టుకుని బిగ్గరగా అరవండి.. భయపడకుండా పెప్పర్ స్ప్రే వారి ముఖంపై కొట్టండి అని సలహా ఇస్తోంది బాలీవుడ్ భామ.

## ఏజ్ తో పాటు క్రేజ్ పెరిగిపోతున్న ముద్దుగుమ్మ.. ప్రతి హీరోకు త్రిషనే పర్ఫెక్ట్ ఛాయిస్ అంటున్న మేకర్స్



హీరోలు 40 ఏళ్లైనా స్టార్స్‌గా కొనసాగొచ్చు మన ఇండస్ట్రీలో.. కానీ హీరోయిన్లకు మాత్రం ఏజ్ లిమిట్ ఉంటుంది. పదేళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగితేనే అమ్మో అనుకుంటారు.. అలాంటిది 20 ఏళ్లైనా ఇంకా అదే రేంజ్ మెంటైన్ చేస్తున్నారు త్రిష. ఈమె క్రేజ్ చూస్తుంటే అందరికీ మతిపోతుంది. మే 4న ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ స్టోరీ.. ఏజ్ 42.. కానీ క్రేజ్ మాత్రం ఇన్ఫినిటీ.. త్రిషకు మాత్రమే అప్లై అయ్యే ఫార్ములా ఇది. 23 ఏళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతూనే ఉన్నారు. ఇప్పటికీ ఈమె చేతిలో అరడజన్‌కు పైగానే లున్నాయి. ఈ ఏడాది విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఐడెంటిటీ లతో వచ్చారు. త్వరలోనే విశ్వంభరతో రానున్నారు.. ఇందులో అవని పాత్రలో నటిస్తున్నారు త్రిష కృష్ణన్. స్టాలిన్ తర్వాత చిరుతో త్రిష నటిస్తున్న ఇది. ఓ వైపు లేడీ ఓరియెంటెడ్ లు.. ఇంకోవైపు స్టార్ హీరోల ల్లో వరస అవకాశాలతో తగ్గేదే లే అంటున్నారు త్రిష. ముఖ్యంగా సీనియర్లకు త్రిష తప్ప మరో ఆప్షన్ కనిపించట్లేదు. తెలుగులో చిరంజీవి.. తమిళంలో అజిత్, సూర్య, కమల్ లాంటి హీరోలు మళ్లీ మళ్లీ త్రిషతోనే నటిస్తున్నారు. వీటితో పాటు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు ఈ సీనియర్ హీరోయిన్. 2025, మే 4తో 42 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు త్రిష. ఈ వయసులోనూ ఈమెకు హీరోయిన్‌గా వరస అవకాశాలు వస్తూనే ఉన్నాయి. అంతేకాదు.. ఫిజిక్ మెయింటేన్ చేయడంలోనూ త్రిష నెక్ట్స్ లెవల్. పాతికేళ్లుగా ఒకేలా కనిపిస్తూ టొవినో థామస్ లాంటి ఈ జనరేషన్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం విశ్వంభర, థగ్ లైఫ్, మోహన్ లాల్ రామ్, సూర్య 45 లతో బిజీగా ఉన్నారు త్రిష.



## చీరకట్టులో ఆకట్టుకున్న చందమామ.. ప్రణీత అందానికి ఫిదా కావాల్సిందే





ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బావ చిత్రంలో ఆమె తెలుగు గ్రామీణ అమ్మాయి పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2011లో ఉదయన్ చిత్రంతో తమిళ పరిశ్రమలోకి ప్రవేశించింది. పవన్ కళ్యాణ్ సరసన అత్తారింటికి దారేది చేసింది. ఇందులో ప్రణీత పాత్రకు సంతోషం జూరీ అవార్డు, ఫేస్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. ప్రణీత 2021 మే 30న వ్యాపారవేత్త నితిన్ రాజును వివాహం చేసుకుంది. వారికి 2022లో ఒక కుమార్తె (అర్ణా), 2024లో ఒక కుమాడు జన్మించారు. ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం ప్రణీత ల్లోకి తిరిగి ఎంట్రీ ఇవ్వాలని చూస్తుంది. ఆ క్రమంలోనే సోషల్ మీడియాలో క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది ఈ బ్యూటీ. పెళ్ళైన కూడా ఏమాత్రం తగ్గని గ్లామర్ తో కవ్విస్తుంది ఈ భామ.



## నవ్వుతో చంపేస్తున్న నవ తార.. పూజిత పొన్నాడ క్యూట్ ఫొటోస్



పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది పూజిత పొన్నాడ మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తెలుగు, తమిళ చలనచిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఆమె 1989 అక్టోబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించింది. పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది, కానీ ఈ చిత్రం విజయం సాధించలేదు. కానీ నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది ఈ చిన్నది. ఇక రంగస్థలం లో నటించి ఆకట్టుకుంది. 2018లో వచ్చిన "రంగస్థలం" చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రంగస్థలం చిత్రం ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఊపిరి, హ్యాపీ వెడ్డింగ్, మిస్ ఇండియా, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్‌తో "హరిహర వీరమల్లు" చిత్రంలో ఒక ప్రత్యేక గీతంలో నటించిందని తెలుస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com